ప్రజాశక్తి

మంగళవారం 5 నవంబర్ 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

బోర్డులు తీసేసి భూ దురాగతాలు

◆ ఎండాడ సర్వే నెంబరు 84లో యథేచ్ఛగా ఆక్రమణలు ◆ ఆగని దందాలపై ప్రజలు విస్మయం

సర్వే నెంబర్ 84లో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

కొత్త ప్రభుత్వంలో ఒక్క అంగుళం కూడా భూ కబ్జా కాకుండా చూస్తామంటూ కూటమి పార్టీల నేతలు చెప్పిన మాటలు ఆచరణలో కానరావడం లేదు. సాగర్‌నగర్, ఎండాడ, రుషికొండ పరిసర ప్రాంతాల్లో కబ్జాదారులు భూ దురాగతాలకు పాల్పడుతూనే ఉన్నారు. గెడ్డలు, ప్రభుత్వ చెరువులుగా సర్వే నెంబర్లతో సహా కోర్టుల్లో కేసులున్నా దురాక్రమణలకు తెగబడడం విస్మయం గొలుపుతోంది. అలాంటి వాటిలో ఎండాడ సర్వే నెంబరు 84లోని స్థలమొకటి. రూ.కోట్ల విలువైన అర ఎకరాకు పైగా భూమిలో గతంలో చినగదిలి తహశీల్దార్ కార్యాలయ అధికారులు ప్రభుత్వ గెడ్డలుగా గుర్తించి బోర్డులు పెట్టారు. వాటిని తాజాగా ఆక్రమణదారులు తొలగించి పడేశారు. అలాగే రుషికొండ సర్వే నెంబరు 100లో మూడు ఎకరాలు ప్రభుత్వ భూమి గెడ్డలో తాజాగా ఆక్రమణలకు పాల్పడుతున్నారు. ఇవన్నీ గతంలో జరిగినా న్యాయ పోరాటం వల్ల ఆక్రమణదారులు వెనక్కి తగ్గారు. కొత్త ప్రభుత్వంలోనూ మరలా ఈ గెడ్డలను చేజిక్కించుకునేందుకు కదులుతున్నారు. సాగర్‌నగర్‌లో గల చెరువు సర్వే నెంబరు 67 నుంచి వివేకానందనగర్ దసపల్లా లే అవుట్ మధ్యలో బీచ్‌కు వెళ్లే వరకూ ప్రధానమైన గెడ్డలు కబ్జాకు గురవుతున్నాయి. 54, 57, 58, 59, 61, 63 సర్వే నెంబర్లన్నీ వాగు, గెడ్డలుగా ప్రభుత్వ రికార్డుల్లో ఉన్నా సరే వాటన్నింటినీ కబ్జాకోరులు మాయం చేశారు. కొన్ని చోట్ల భవంతుల నిర్మాణం చేసేశారు. వీటన్నిటిపై కోర్టుల్లో కేసులున్నా, జిల్లా కలెక్టరేట్ కార్యాలయం గ్రీవెన్స్‌లో నిరంతరం ఫిర్యాదులు వెలువెత్తుతున్నా వారిపై చర్యలు కానరావడం లేదు.

జరగని సమగ్ర సర్వే, మార్కింగ్ పనులు

భూ దందాలపై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో తూతూ మంత్రంగా సర్వే నిర్వహించి వదిలేయడం గతం నుంచీ తహశీల్దార్ కార్యాలయ అధికారులకు ఒక ఆనవాయితీగా మారిపోయింది. మార్కింగ్ చేసి ప్రభుత్వ మిగతా 2లో..

సర్వే నెంబర్ 84లో బోర్డు తొలగించి పోగువేసిన నిర్మాణ సామగ్రి

పిజిఆర్ఎస్ వినతుల సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

వచ్చిన ఫిర్యాదు మళ్లీ రాకూడదు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : వచ్చిన ఫిర్యాదు మళ్లీ మళ్లీ రాకుండా జాగ్రత్త వహించాలని, ప్రజలు సమర్పించే వినతులకు నాణ్యమైన రీతిలో పరిష్కారం చూపాలని విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. ముందుగా గత వారం ప్రజలు సమర్పించిన వినతులపై అధికారులు తీసుకున్న చర్యలపై సమీక్షించారు. నిర్ణీత కాలంలో ఫిర్యాదులను పరిష్కరించాలని, మళ్లీమళ్లీ రాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అవసరమైతే జిల్లాస్థాయి అధికారులు ఫిర్యాదుదారులతో మాట్లాడాలని, పూర్వాపరాలు తెలుసుకొని సంతృప్తికర స్థాయిలో పరిష్కారం చూపాలని చెప్పారు. పిజిఆర్ఎస్‌పై పక్కాగా ఆడిట్ నిర్వహించాలన్నారు. సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై 193 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ విభాగానికి చెందినవి 61, జివిఎంసికి చెందినవి 53, పోలీసు శాఖకు సంబంధించి 11, ఇతర శాఖలకు సంబంధించినవి 68 ఉన్నాయి. జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బిహెచ్.భవానీ శంకర్, ఆర్‌డిఒ పి.శ్రీలేఖ, జివిఎంసి ఎడిసి ఎస్ఎస్.వర్మ, ఇతర విభాగాల ఉన్నతాధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

జివిఎంసిలో 87 వినతులు

ఎంవిపి.కాలనీ : 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'కు జివిఎంసి పరిధిలో 87 వినతులు వచ్చాయని నగర మిగతా 2లో..

8న పోర్టు ఎఒబి వద్ద మహాధర్నా

▸ వార్త 2లో..

సమస్యలపై విఆర్ఎల ధర్నాలు

▸ వార్త 5లో..

రైతుసంఘ నేతలపై 'సుందరపు' వైఖరి దుర్మార్గం

▸ వార్త 5లో..

మారథాన్ టీ షర్టును ఆవిష్కరిస్తున్న సిపి శంఖబ్రత బాగ్చీ

వైజాగ్ మారథాన్ టీ షర్టు, మెడల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వైజాగ్ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో సంధ్యా మెరైన్ వైజాగ్ మారథాన్ మూడో ఎడిషన్‌ను డిసెంబర్ 1న నిర్వహిస్తున్న సందర్భంగా సోమవారం సాయంత్రం బీచ్‌రోడ్‌లోని నోవాటల్ హోటల్‌లో మారథాన్ టీ షర్ట్, మెడల్‌ను విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైజాగ్ రన్నర్స్ సొసైటీ అధ్యక్షులు బాలకృష్ణ రాయ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల రహిత జీవనశైలిని ప్రోత్సహించడం కోసం తమ సంస్థ కృషి చేస్తోందని తెలిపారు. అన్ని వయస్సుల వారూ పాల్గొనే విధంగా 21కె, 10కె, 5కె, 3కె విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఆసక్తి గలవారు http://www.vizag-marathon.run లో రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. రన్‌లో పాల్గొనేవారికి ప్యూమ రేస్ టీ షర్ట్, మెడల్, రేస్ ఫొటోగ్రాఫ్స్, ఎనర్జీ డ్రింక్, అల్పాహారంతో పాటు మిగతా 2లో..

'ప్రజా పోరు'ను జయప్రదం చేయండి

సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం

ప్రజాశక్తి - అనకాపల్లి : అధిక ధరలు, నిరుద్యోగం, మహిళలు, పిల్లలు, దళితులపై అత్యాచారాలు, జమిలి ఎన్నికలు, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 8 నుంచి 14 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ప్రజాపోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం పిలుపునిచ్చారు. అందుకు సంబంధించిన పోస్టర్‌ను పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, ఎం.అప్పలరాజు, డి.వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు గంటా శ్రీరామ్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో లోకనాథం మాట్లాడుతూ నవంబర్ 14న సచివాలయాల వద్ద, 15న మండల కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు నేడు ఆకాశాన్నంటుతున్నాయన్నారు. రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులను సరసమైన ధరలకు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూస్తున్న యువత నిరాశకు గురవుతోందన్నారు. డిఎస్‌సి వాయిదా పడిందని, గ్రూప్-1, గ్రూప్-2 అగమ్యగోచరంగా మారాయని తెలిపారు. కోచింగ్‌లు తీసుకున్న యువత అయోమయంలో పడ్డారన్నారు. రాష్ట్రంలో మహిళలు, పిల్లలు, దళితులపై అత్యాచారాలు రోజురోజుకూ పెరగడంపై ఆందోళన మిగతా 2లో..

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న లోకనాథం, తదితరులు

మొదటి పేజీ తరువాయి..

బోర్డులు తీసేసి భూ దురాగతాలు

స్థలాలకు, గెడ్డలకు రక్షణ కల్పించే పెన్సింగ్ వేసే పరిస్థితులు కనిపించడం లేదు. గత ప్రభుత్వంలో పెన్సింగ్‌ల కోసం రూ.లక్షలు నిధులొచ్చినా ఏమయ్యాయో తెలియని పరిస్థితి. ప్రస్తుత కూటమి సర్కారులోనూ ప్రధాన పార్టీల నాయకులంతా కుమ్మక్కయి భూ దోపిడీలను యథాతథంగా కొనసాగించడం కనిపిస్తోంది. తక్షణం పైన తెలిపిన సర్వే నెంబర్లలోగల గెడ్డ, వాగు, ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలన్న డిమాండ్ విశాఖ వాసుల నుంచి వినిపిస్తోంది.

వచ్చిన ఫిర్యాదు మళ్లీ రాకూడదు

మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరంలో జివిఎంసి కమిషనరు డాక్టర్ పి.సంపంత్ కుమార్‌తో కలసి ఆమె ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.

వైజాగ్ మారథాన్ టీ షర్టు, మెడల్ ఆవిష్కరణ

విజేతలకు 5 లక్షల విలువగల బహుమతులు అందిస్తామని తెలిపారు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ విశాఖ ప్రజలంతా ఈ మారథాన్‌లో పాల్గొని దేశంలోనే విశాఖ నగరాన్ని ఫిట్‌నెస్ సిటీ ఆఫ్ ఇండియాగా నిలపాలన్నారు. కార్యక్రమంలో వైజాగ్ రన్నర్ సొసైటీ సెక్రటరీ కె.శ్రీనివాస్, సంధ్యా మెరైన్స్ డైరెక్టర్ కె.ఆనంద్, అపోలో హాస్పిటల్స్ సిఒఒ రామచంద్ర, వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్, శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల చైర్మన్ వాసు ప్రకాశం, శివ శివాని పబ్లిక్ స్కూల్ మర్రిపాలెం చైర్మన్ నీరజ్ సంపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లాంఛనాలతో జవాన్ శివశంకరరావు అంత్యక్రియలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : లెహ్ సెక్టార్‌లోని హెచ్‌క్యూ - 2 ఆర్‌టిబిడి కింద 194 ఎఫ్‌డి రెజిట్‌లో పనిచేస్తూ ఇటీవల మరణించిన ఆర్మీ జవాన్ శివశంకర రావు అంత్యక్రియలు సోమవారం ప్రభుత్వ లాంఛనాల మధ్య జరిగాయి. తొలుత ఉదయం ఐఎన్‌హెచ్‌ఎస్ కల్యాణిలో ఈస్టర్న్ నేవల్ కమాండ్ అధికారులు శివశంకరరావు పార్థివ దేహానికి ఘన నివాళ్లర్పించారు. అనంతరం ఆయన స్వగ్రామమైన అనకాపల్లి జిల్లా యలమంచిలి మండలం దిమిలి గ్రామంలో అంత్యక్రియలు చేపట్టారు.

వినతిపత్రం ఇచ్చేందుకు కలెక్టరేట్‌కు వచ్చిన మణి, తదితరులు

గంగకు నష్టపరిహారం చెల్లించాలని వినతి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఎంవిపి క్రైమ్ పోలీసుల చేతిలో కాలు విరిగిపోయిన గంగకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.మణి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ గత నెల 26న ఆక్సిజన్ టవర్స్ 820 ప్లాట్‌లో ఇంటి పని చేసే గంగను ఎంవిపి క్రైమ్ పోలీసులు దొంగతనం ఆరోపణపై విచారణ నిమిత్తం స్టేషన్‌కి తీసుకువెళ్లి కొట్టడం వల్ల ఆమె కాలు విరిగిందన్నారు. ప్లాట్ ఓనర్ ప్రియాంక తప్పుడు ఆరోపణతో ఈ కేసు పెట్టిందన్నారు. స్టేషన్‌లో ఎస్ఐ నరవ జగదీష్, మరో ఇద్దరు మహిళ కానిస్టేబుళ్లు ఎంత పాశవికంగా గంగపై విరుచుకుపడిందీ మణి తెలిపారు. ఆమెను గాయపరిచిన పోలీసులుపైన, నల్లపూసలు దొంగతనం చేసిందని గంగపై తప్పుడు ఆరోపణ చేసిన ఇంటి ఓనర్ ప్రియాంకపైన చట్టపరమైన చర్యలు చేపట్టాలని గత నెల 30న పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. సిపి విచారణ చేసి ఎస్ఐ జగదీష్‌ను సస్పెండ్ చేశారని చెప్పారు. సిఐ బంగారు పాపను మేజర్ విఆర్‌కు నివేదించారన్నారు. ప్రియాంకపై విచారణ చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో పోలీసుల వల్లే గంగ కాలు విరిగింది కాబట్టి, ఆమె పనిచేసుకోలేని స్థితిలో ఉంది కనుక ఆమెకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపి ఇంటి పని వారుల సంఘం గౌరవ అధ్యక్షులు పి.వెంకటరావు, బాధితురాలు గంగ అన్నయ్య శంకర్, ఎం.దేవి, పి.కుమారి, ఎస్.గౌరి, పి దేవి, వై.దుర్గాభవాని, జి.పద్మ పాల్గొన్నారు.

సమాజ సేవకులకు సన్మానం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : సమాజంలో వివిధ రంగాల్లో పలు సేవలు చేస్తున్న సేవారంగ ప్రముఖుల వల్ల సమాజానికి ఎంతగానో మేలు జరుగుతోందని సినిమా హీరో కంచర్ల ఉపేంద్ర అన్నారు. ముందడుగు-9 న్యూస్ ఆధ్వర్యంలో అల్లిపురం వెంకటేశ్వర మెట్ట ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో నగరంలో వివిధ రంగాల్లో పలు సేవలు చేస్తున్న వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విశాఖ ఈస్ట్ డివిజన్ ఎసిపి లక్ష్మణమూర్తి, బ్రహ్మ కుమారి రామేశ్వరి, ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శతాధిక సార్లు రక్త దానం చేసిన వంకాయల జవహర్‌ను, జిల్లెళ్ళమూడి అమ్మ సేవా సమితి కార్యదర్శి మూడడ్ల ఉమామహేశ్వరరావు తదితరులను సత్కరించారు. మల్లేశం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

'ప్రజా పోరు'ను జయప్రదం చేయండి

(మొదటి పేజీ తరువాయి..) వ్యక్తం చేశారు. గత ప్రభుత్వానికి భిన్నమైన పాలన అందిస్తామన్న కూటమి వాగ్దానాలు అమలులోకి రాలేదన్నారు. అవినీతి విచ్చలవిడిగా సాగుతోందని, ఇసుక, మద్యం మాఫియాలు చెలరేగిపోతున్నాయని తెలిపారు. ఉచిత ఇసుక విధానం ఏమైందని ప్రశ్నించారు. భవన నిర్మాణ కార్మికులు, రవాణా వాహన యజమానులు, కార్మికులు, ర్యాంపులలో కార్మికులు, నిర్మాణదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మద్యం షాపులు విచ్చలవిడితనం, సమయాలు పెంచడం, బెల్టుషాపులకు తెరదీయడం అన్యాయన్నారు. మద్యాన్ని నియంత్రించాల్సింది పోయి ఏరులై పారించాలనుకోవడం ప్రజల ఆదాయాన్ని, ఆరోగ్యాన్ని కొల్లగొట్టడమే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యాన్ని నియంత్రించాలని, డీ ఎడిక్షన్ సెంటర్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలు వ్యతిరేకిస్తున్న చోట్ల, నిబంధనలకు వ్యతిరేకంగా షాపులకు అనుమతించకూడదని పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమంటూనే ట్రూఅప్ ఛార్జీల పేరుతో రూ.20 వేల కోట్ల భారాన్ని మోపడం దారుణమన్నారు. ట్రూఅప్ ఛార్జీల పద్ధతిని, స్మార్ట్ మీటర్లు బిగించే ప్రయత్నాలను విరమించుకోవాలన్నారు. సూపర్ 6 పథకాలతో సహా అన్ని హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. విశాఖ డెయిరీ పాడి రైతులకు ఇచ్చే ఆవు పాల సేకరణ ధరను రూ.3 మేర తగ్గించడం తగదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. జిల్లాలో ఫార్మాసిటీ, ఎస్ఇజెడ్ పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు జరిగి కార్మికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయన్నారు. ఆ ప్రమాదాల నివారణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఉన్న పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అచ్యుతాపురం ఎస్ఇజెడ్‌లో అభిజిత్ ఫెర్రో కంపెనీ అక్రమ లే ఆఫ్ విధించి వెయ్యి కార్మిక కుటుంబాలను వీధినపడేసిందని తెలిపారు. ఆ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. నక్కపల్లి వైజాగ్ - చెన్నయ్ కారిడార్ నిర్వాసితులకు చట్టప్రకారం పరిహారం అందించి నిర్వాసితులను ఆదుకోవాలని కోరారు. మత్స్యకారులకు వేట నిషేధ కాలానికి పరిహారం చెల్లించాలని, మేకలు, గొర్రెల పెంపకందారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పేదలు చేతుల్లో వున్న ప్రభుత్వ భూములకు పట్టాలివ్వాలని, రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ కమిషన్ సిపార్సులకు అనుగుణంగా పెట్టుబడికి 50 శాతం అదనంగా కలిపి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులిచ్చి రుణ సదుపాయం, ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలన్నారు. మూసివేసిన సుగర్ ఫ్యాక్టరీలను తెరిపించి ఆధునికీకరించాలని, దళారుల దోపిడీ లేకుండా జీడిమామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. పేదల ఇళ్ల నిర్మాణానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరించి పూర్తి చేయాలని, కాలనీల్లో అన్ని సౌకర్యాలూ కల్పించాలని కోరారు. టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలన్నారు. మెడికల్ కాలేజీలను పిపిపి పేరుతో ప్రయివేటుపరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ప్రైవేటీకరణ వల్ల వైద్య సేవలు సామాన్య ప్రజలకు దూరమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. జ్వరాలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలు అందడం లేదన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో తగినన్ని వసతులు, సౌకర్యాలు లేక ప్రజలు వేలకు వేలు, లక్షలు ప్రైవేటు వైద్యానికి ఖర్చు చేయాల్సి వచ్చి అప్పులపాలవుతున్నారన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణపై నాన్చుడు వైఖరి తగదన్నారు. తక్షణం కార్మిక సంఘాలతో చర్చించి కేంద్రం కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని, సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. విఆర్ఎస్ స్కీంను, కార్మికుల తొలగింపుప్రయత్నాలను విరమించుకోవాలన్నారు. ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా జమిలి ఎన్నికల పేరుతో ప్రజాస్వామ్యం గొంతు నులిమే కేంద్ర ప్రయత్నాలను తెలుగుదేశం బలపర్చడం గర్హనీయమన్నారు. వక్ఫ్ ఆస్తులపై పెత్తనం కోసం కేంద్రం తెచ్చిన చట్ట సవరణలను కూడా టిడిపి బలపర్చడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం, తెలుగుదేశం మద్దతునివ్వడం దారుణమన్నారు. ఈ చర్యలు మానుకుని రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా..

8న పోర్టు ఎఒబి వద్ద మహాధర్నా

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్‌ను ప్రైవేటీకరణ చేయొద్దని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న పోర్టు ఎఒబి వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు విశాఖపట్నం పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు ప్రకటించారు. సోమవారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోర్టు అఖిలపక్ష యూనియన్ల నాయకులు రమణబాబు (ఎఐటియుసి), కె.మంగయ్య (హెచ్ఎంఎస్), బి.జగన్, కె.సత్యనారాయణ, వి.రామలింగేశ్వరరావు (సిఐటియు), కృష్ణమూర్తి (సిఎఫ్‌టియుఐ), జి.చందు (ఐఎన్‌టియుసి), బి.రవి (బిఎంఎస్), బి.రామారావు (పెన్షనర్ల సంఘం) మాట్లాడుతూ పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్‌ను సాలిగ్రాంపురంలో 1984లో 150 పడకల సామర్థ్యంతో నిర్మించారన్నారు. పోర్టు, డాక్ అధికారులకు, ఉద్యోగులకు, కార్మికులకు, విశ్రాంత ఉద్యోగులకు, ఫ్యామిలీ పెన్షనర్లకు, పూల్ కళాశీలకు, సిహెచ్‌డి క్యాజువల్ కార్మికులకు, సిఐఎస్ఎఫ్ ఉద్యోగులకు, వారి కుటుంబీకులకు అది ఎంతగానో సేవలందిస్తోందన్నారు. దశాబ్దాల తరబడి 40 వేల మందికి సేవలందించిన విషయాన్ని గుర్తు చేశారు. అటువంటి హాస్పిటల్‌ను పిపిపి పద్ధతిలో 'మల్టీ డిసిప్లైనరీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్'గా 300 పడకల నిర్మాణం కోసం ప్రైవేటువారికి ఇచ్చేందుకు కుట్రపన్నారన్నారు. పోర్టులో వున్న యూనియన్లన్నీ వ్యతిరేకించినా కేంద్ర ప్రభుత్వం, పోర్టు యాజమాన్యం ఏకపక్షంగా ఈ నెల 8న టెండరు ఓపెన్ చేస్తున్నాయన్నారు. ఈ చర్య 40 వేల మంది ఆరోగ్య భద్రతను ప్రైవేట్ చేతుల్లో పెట్టడమే అవుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 8న ఉదయం 10 గంటలకు పోర్టు ఎఒబి వద్ద మహాధర్నా నిర్వహించనున్నామని, అందరూ హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

అభివాదం చేస్తున్న పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
విశాఖపట్నం బ్రాంచి ఆఫీసులు -
NAD కొత్తరోడ్, Opp. భాష్యం స్కూల్ రోడ్డు, గోపాలపట్నం.
-లలిత ప్లాజా, ఫస్ట్‌ఫ్లోర్, బోయ్‌లండన్ షాప్ వెనుక, ద్వారకానగర్.
- బిసి కాలనీ, బాలాజీనగర్, దుర్గమ్మ గుడిదగ్గర, అరిలోవ.
- హెరిటేజ్ సూపర్‌మార్కెట్ ఎదురు, అనకాపల్లి రోడ్డు, నర్సీపట్నం
-1st ఫ్లోర్, సీతారామనగర్, బిసి రోడ్, న్యూగాజువాక.

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-11-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1458.21 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు #48-8-23/1, Lalitha Plaza, 1st Floor, Near Boy London Shop, DwarakaNagar, Visakhapatnam, నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్
KANAKADURGA FINANCE LIMITED
#48-8-23/1, Lalitha Plaza, 1st Floor, Near Boy London Shop, DwarakaNagar, Visakhapatnam, PIN–530018, CONTACT PERSON, AREA MANAGER, NAGESH-89192-39576

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి పాతపట్నం వారి కోర్టు లో
O.S. No. 36/2023

బిట్వీన్:
పేడాడ నీలవేణి .....వాది
మరియు:
పైల ప్రతాప్ .....ప్రతివాది

ప్రతివాదికి నోటీసు:

ప్రతివాది అయిన **పైల ప్రతాప్,** S/o పైల లచ్చయ్య, వయసు 33 సం॥లు, వ్యాపారం, R/o డోర్ నెం. 23-9-9, సింహగిరి కాలనీ, న్యూ గాజువాక, విశాఖపట్నం అర్బన్, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్, అనే ఆసామీ వారు పై నెంబరు దావాలో **తేది 20-11-2024 న ఉదయం 10.30 గంటలకు** పై కోర్టులో స్వయంగా గాని, వకీలు ద్వారాగా గాని హాజరై పైదావాలో మీ ఆక్షేపనలు కోర్టులో తెలుపు కోవలెను. లేనియడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమయినది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

బి.ఇ. సత్యనారాయణ
వాది తరపు న్యాయవాది,
పాతపట్నం,
శ్రీకాకుళం జిల్లా, ఫోన్: 9441121146.

BEFORE THE HONOURABLE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE COURT AT VIZIANAGARAM
O.S.No.234 OF 2023

Between:
Bora Ramasuri Appanna .....Plaintiff
And:
Gompa Suri Bangaramma & Others ......Defendants

TO
DEFENDANT No.7:
Chegondi Vijaya Veera Venkata Satyanarayana Murthy, S/O.Venkata Harirama Jogayya, Plot No.36, Silver Leaf Apartments, Flaat No.203, Kirlampudi Lay Out, Visakhapatnam.

NOTICE

Please take notice that the above matter is posted to **dt.03-12-2024** for notice to the defendant No.7. So, you should appear in person or through an Advocate at **10-30 a.m.,** on the above said date before the said court. If you fail to appear before the said court on the said date, the matter will be decided in your absence and set you exparte.

By Order of the Court.

Sri U. RAVI SANKAR
Advocate for the Plaintiff
Maharanipeta
VIZIANAGARAM
ANDHRA PRADESH
Ph: 98496 39233

మద్యం దుకాణం తొలగించాలని ఆందోళన

ప్రజాశక్తి -తగరపువలస : తగరపువలస జంక్షన్ నుంచి కొండపేటకు వెళ్లే మార్గంలో ఏర్పాటుచేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ స్థానికులు ఆందోళన చేశారు. ప్లకార్డులు చేత బట్టి, మద్యం దుకాణం తొలగించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ, కొండపేటకు వెళ్లే దారిలో ఏకంగా రెండు మద్యం దుకాణాల ద్వారా అమ్మకాలు జరుగుతున్నాయని, వీటి ద్వారా అటుగా రాక పోకలు సాగించే మహిళలు, హైస్కూల్ విద్యార్థినులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి మద్యం దుకాణాలను తొలగించాలని కోరారు. లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కొండపేట రోడ్డుపై ఆందోళన చేస్తున్న స్థానికులు

రేవళ్లపాలెం టిడిఆర్ సమస్య పరిష్కరించండి

జివిఎంసి కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న రేవళ్లపాలెం గ్రామస్తులు

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి 6వ వార్డు పరిధి రేవళ్లపాలెం గ్రామం నుంచి నవోదయ 80 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు విస్తరణలో ఇళ్లు, ఖాళీ స్థలాలు కోల్పోయిన వారికి టిడిఆర్‌లు, టిడ్కో గృహాలు మంజూరు చేయాలని కోరుతూ జివిఎంసి కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. మాస్టర్ ప్లాన్ 80 అడుగుల రోడ్డు విస్తరణలో తమ ఇళ్లు, స్థలాలు పోయినందున గత ప్రభుత్వంలో 1:4 రెట్లు టిడిఆర్, బిల్డింగ్ కాంపన్‌సేషన్ ఇస్తామని చెప్పారని తెలిపారు. బిల్డింగ్ కాంపన్‌సేషన్ ఇచ్చి భవనాలను తొలగించారని వివరించారు. వారిచ్చిన బిల్డింగ్ కాంపన్‌సేషన్ ఈ ఏడాది కాలం ఇంటి అద్దెలకే సరిపోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. టిడిఆర్ సమస్యను త్వరగా పరిష్కరించాలని, తమ నివాసానికి టిడ్కో ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోతిన శ్రీను, నాగోతి వెంకటరావు, వాండ్రశి సూరిప్పారావు, ఇంద్రాణి రమణ, సూరిబాబు, బాపూజీ, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

'కెజిబివి' భవనం ప్రారంభం

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని బీసీ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల హాస్టల్ పక్కనే నిర్మించిన కెజిబివి భవనాన్ని సోమవారం స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కెజిబివి బాలికలు గౌరవప్రదంగా ఎమ్మెల్యేకు వందన సమర్పణ చేసి ఆహ్వానం పలికారు.

భవనం ప్రారంభం సందర్భంగా విద్యాశాఖ అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని పద్మనాభం ఎంపిపి కె.రాంబాబు మండిపడ్డారు. శిలాఫలకాలపై పేర్లు నమోదు చేసినప్పటికీ కార్యక్రమానికి ఆహ్వానం రాలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆహ్వానాలు రాకపోవడంతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాలేకపోయామని రెడ్డిపల్లి సర్పంచ్ ఎస్.ఆదిలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు రాజేశ్వరి, ఎంపిపి రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

'కెజిబివి' భవనాన్ని ప్రారంభిస్తున్న గంటా శ్రీనివాసరావు

గీతం విద్యార్థుల ఇంజినీరింగ్ ప్రతిభ

ప్రజాశక్తి -మధురవాడ : ఇంజినీరింగ్ అభ్యసించే సమయంలో పొందిన సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించి స్వయంగా తయారుచేసుకున్న మోటారు వాహనంతో జాతీయ స్థాయిలో జరిగిన సామర్థ్య పరీక్షల పోటీలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు తమ సత్తాను చాటి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. గీతంలోని స్కూల్ ఆఫ్ టెక్నాలజీ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగానికి అనుబంధంగా గల సొసైటీ ఆఫ్ ఆటో మోటివ్ ఇంజినీర్స్ (గీతం ఆటోమేటివ్ క్లబ్)లో సి.హెచ్.ఉదిత్‌కుమార్, వి.యశ్వంత్, వి.యు.ఎస్.పవన్‌యశ్వంత్, కె.సాయిరాజస్వాన్, వై.శ్రీకాంత్‌రెడ్డి, ఎ.ఎస్.మురారి, కె.మోహనీస్, పి.శ్రీకాంత్, కె.వరుణ్, ఎస్.అచింతా సభ్యులుగా ఉన్న గీతం విద్యార్థులు ఇటీవల నోయిడాలోని బుద్ధ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో జరిగిన ఇండియన్ కార్టింగ్ రేస్ -2024 పోటీలలో పాల్గొని దేశంలోని 55 విశ్వవిద్యాలయాల జట్లతో పోటీపడి ఈ ఘనతను సాధించారు. విద్యార్థులలో సృజనాత్మక శక్తి, సాంకేతిక పరిజ్ఞానం, స్వయంగా తయారుచేసే వాహనం సామర్థ్యం వంటివి గుర్తించి ప్రోత్సహించడానికి గత పదేళ్ల నుంచి జాతీయ స్థాయిలో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. గీతం ఆటోమేటివ్ క్లబ్ సభ్యులుగా ఉన్న విద్యార్థులు వాహనం ఇంజిన్ నుంచి తయారీలో ఉపయోగించే చిన్న చిన్న బోల్టు వరకు స్వయంగా ఎంపిక చేసుకొని వాహన డిజైనింగ్ ప్రకారం వెల్డింగ్ పనులు సహితం నిర్వహించి నాలుగు నెలల ప్రణాళికతో "టీమ్ టైరంట్స్ ఇవి" పేరిట వాహనాన్ని తయారు చేశారు. మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకుల పర్యవేక్షణలో రూపొందించిన వాహనంతో జాతీయ స్థాయి పోటీలలో విజయం సాధించారు. విద్యార్థుల ప్రతిభను గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, విద్యార్థి విభాగం డైరెక్టర్ డాక్టర్ రేమా చౌదిరి, మెకానికల్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.రామారావు, స్టూడెంట్ లైఫ్ ఎల్.అభిషేక్ అభినందించారు. విద్యార్థులు భారత ప్రభుత్వ వికసిత భారత్ -2047 లక్ష్యాలకు అనుగుణంగా వినూత్న ఆలోచనలతో మరిన్ని విజయాలు సాధించాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.

జాతీయ స్థాయి సామర్థ్య పరీక్షల్లో పాల్గొన్న గీతం విద్యార్థులు

కూల్చివేసిన చోటే ఇళ్లు నిర్మించాలి

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఏళ్ల తరబడి నివసిస్తున్న తమ ఇళ్లను రెవెన్యూ అధికారులు ఏకపక్షంగా కూల్చి వేశారని, అక్కడే తమకు ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఆనందపురం మండలం లొడగలవానిపాలెం గ్రామానికి చెందిన బాధితులు కె.రాజీ, కె.పద్మ భూ సాగు లబ్ధిదారుల కమిటీ ప్రతినిధులతో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్, భీమిలి ఆర్‌డిఒ కార్యాలయంలో వినతి పత్రాలు అందించినట్లు కమిటీ ప్రతినిధులు ఎ.జల్లయ్య, ఎం.నారాయణ, బాధితులు తెలిపారు. ఇళ్లు కూల్చి వేయడం వల్ల తామంతా నిరాశ్రయుల మై ఉన్నామని బాధితులు వాపోయారు. వంట పాత్రలు, తిండి గింజలు, బట్టలు, పిల్లల పుస్తకాలు, ఇతర సామగ్రి సీజ్ చేశారని, తమకు న్యాయం చేయాలని కోరారు.

భూ సమస్యపై ఫిర్యాదు

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని గిడిజాల గ్రామానికి చెందిన కర్రి ఈశ్వరరావు తండ్రి లేటు అప్పలస్వామి సోమవారం భూ సమస్యపై విశాఖ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గిడిజాల గ్రామ రెవెన్యూ పరిధిలో వారసత్వ ఆస్తి సర్వే నెంబర్ 178-12లో తమ తాత కర్రి రామస్వామి తండ్రి సన్యాసి పేరు మీద 18 సెంట్లు డి.పట్టా మంజూరు చేశారని తెలిపారు. అప్పటి నుంచి మామిడి మొక్కలు వేసుకొని తాము అనుభవిస్తున్నామని వివరించారు. కర్రి రామనర్సింహం తండ్రి రామస్వామి పేరిట తప్పుగా వన్ బిలో నమోదు చేశారని, ప్రస్తుత ఆన్‌లైన్‌లో వన్ బి లో ఉన్నవాళ్లు అసలైన వారసుల కారని రామనరసింహం, నారాయణప్పుడు, అప్పలనాయుడు తండ్రి పేరు, తమ తాత రామస్వామి ఒకటి అవ్వడం వలన 2012 - 2014 లో ఫ్రీహోల్డ్ భూమిగా వారి పేరున పట్టా మంజూరు చేశారని తెలిపారు. గ్రామసభ నిర్వహించి అసలైన వారసులైన అప్పలస్వామి కి వారసత్వంగా ఉన్న 18 సెంట్లు భూమిని సంక్రమించే విధంగా చర్యలు చేపట్టాలని ఈశ్వరరావు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ధర్మశాస్త్ర సేవా పీఠం వార్షికోత్సవం

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని మద్ది గ్రామంలో ధర్మశాస్త్ర సేవా పీఠం వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎంపిపి కె.రాంబాబు, జడ్‌పి వైస్ ఛైర్మన్ గిరిబాబు, ముత్తంశెట్టి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

250 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని వెల్లంకి గ్రామపంచాయతీలో డాక్టర్ లక్ష్మణ్ రాయల్ స్పెషాలిటీ హాస్పిటల్, డాక్టర్ బంటుపల్లి లక్ష్మణరావు ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కల్యాణ మండపంలో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 250 మందికి పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ, రెండు నెలలకు ఒకసారి గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి వైద్య సేవలు అందిస్తామన్నారు. వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, నాయకులు కర్రోతు సత్యనారాయణ, డాక్టర్లు పాల్గొన్నారు.

వైద్య పరీక్షల్లో పాల్గొన్న గ్రామస్తులు

నేరాలు ఘోరాలు

బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి -గాజువాక : ఆర్‌టిసి బస్సు ఢీకొని ద్విచక్ర వాహనదారుడు దుర్మరణం చెందిన ఘటన గాజువాక మోహిని థియేటర్ వద్ద సోమవారం చోటుచేసుకుంది. శ్రీహరిపురం ప్రాంతానికి చెందిన షేక్ పుయాజ్ (40) గాజువాక ఆటోనగర్‌లో ప్రయివేటు ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. ఇంటి నుంచి విధులకు వెళ్తుండగా మోహిని థియేటర్ వద్ద బస్సు ఢీకొట్టింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. గాజువాక ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పరారీ నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి -భీమునిపట్నం : దారి కాచి భయభ్రాంతులకు గురిచేసే ముఠాలో ఉంటూ పరారీలో ఉన్న నిందితుడిని స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. సిఐ బొడ్డేపల్లి సుధాకర్ కథనం ప్రకారం... దారికాచి పలు నేరాలకు పాల్పడిన ముఠాలో నిందితునిగా ఉన్న స్థానిక ఎగువపేటకు చెందిన వాసుపల్లి జగదీష్‌ను చాకచక్యంగా ఎస్ఐ జి.హరీష్, కానిస్టేబుళ్లు అప్పారావు, కనకారావు అదుపులోకి తీసుకున్నారు. జగదీష్‌ను అరెస్ట్ చేసి కేంద్ర కారాగారానికి తరలించారు. ఎస్ఐ హరీష్, కానిస్టేబుళ్లను నార్త్ జోన్ ఏసిపి అప్పలరాజు అభినందించారు.

డిఫెన్స్ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి -గాజువాక : పాత గాజువాకలోని ఒక హోటల్లో అక్రమంగా ఉంచిన డిఫెన్స్ మద్యం బాటిళ్లను గాజువాక ఎక్సైజ్ అధికారులు సోమవారం దాడిచేసి స్వాధీనం చేసుకున్నారు. చిట్టినాయుడు కాలనీకి చెందిన సిహెచ్.నాయుడు, మల్కాపురం ప్రాంతానికి చెందిన నవీన్ దగ్గర 37 డిఫెన్స్ మద్యం బాటిళ్లను తీసుకున్నారు. వాటిని గాజువాకలోని ఒక హోటల్లో ఉంచారు. ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందడంతో దాడి చేసి, వాటిని స్వాధీనం చేసుకున్నారు. సిహెచ్.నాయుడును అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు.

సముద్రంలో గల్లంతైన యువకుడు మృతి

ప్రజాశక్తి -అచ్యుతాపురం : పూడిమడక సమీపంలో సీతపాలెం బీచ్‌లో ఆదివారం కెరటాలకు కొట్టుకెళ్లిన యువకుడు వేపగుంట సమీపం నాయుడుపేట గ్రామానికి చెందిన సిరిగుడి అభిరామ్ మృతి చెందినట్లు సిఐ నరసింగరావు తెలిపారు. సీతపాలెం బీచ్‌లో కెరటాలకు సముద్రంలోకి కొట్టుకెళ్లిన యువకుడిని స్థానిక మత్స్యకారులు రక్షించిన విషయం తెలిసిందే. ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న అభిరామును 108 వాహనంలో సమీప ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఎన్టీఆర్ హాస్పిటల్‌కు తరలించగా, అక్కడ వైద్యసేవలు పొందుతూ ఆరోగ్యం విషమించడంతో మృత్యువాత పడినట్లు తెలిపారు. మృతుని తండ్రి జగన్నాధరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నర్సింగరావు తెలిపారు.

పోలీసుల అదుపులో బైక్ రైడర్లు

ప్రజాశక్తి- భీమునిపట్నం : అధిక శబ్దం కలిగిస్తూ, అతి వేగంగా డ్రైవ్ చేస్తున్న నలుగురిని పోలీసులు స్థానిక బీచ్ రోడ్డులో అదుపులోకి తీసుకున్నారు. అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లను తొలగించి, సాధారణ శబ్దం కలిగే సైలెన్సర్లను అమర్చారు. వారికి జరిమానా విధించారు. ఇక నుంచి అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లను ఉపయోగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సిఐ బొడ్డేపల్లి సుధాకర్, ఎస్ఐ జి.హరీష్ హెచ్చరించారు.

ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

ప్రజాశక్తి తగరపువలస : ప్రజా సమస్యలపై దశల వారీగా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక జిఆర్.భవన్‌లో సోమవారం పార్టీ భీమిలి ఏరియా సమితి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానికంగా ఆర్‌టిసి బస్ కాంప్లెక్స్ నిర్మించాలని, అవసరమైన చోట్ల బస్ షెల్టర్లు ఏర్పాటుచేయాలని, ఇప్పటికే నిర్మించి ఉన్న రైతు బజారులో మౌలిక సదుపాయాలు కల్పించి వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్టివలస జెడ్పీ హైస్కూల్‌కు వెళ్లే రహదారిని వెడల్పు చేయాలని, శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. సంబంధిత సమస్యల పరిష్కారం కోసం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వినతిపత్రాలు అందజేయాలని సూచించారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆయా ప్రాంత ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కె.రాంబాబు, ఎం.అప్పలరాజు, సన్నిబాబు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కోత విధించిన జీతాలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-సీతమ్మధార : కోత విధించిన అక్టోబర్ నెల జీతాలను చెల్లించాలని, ఎఫ్ఆర్ఎస్ సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిఎం అండ్ హెచ్ఒ పి.జగదీశ్వరరావుకు నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం) కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ యూనియన్ నాయకులు సోమవారం వినతిపత్రం అందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వ రెగ్యులర్, కాంట్రాక్ట్ ఉద్యోగుల వలె ఒకే రకమైన విద్యార్హత్వలు, నియామక విధానాలతో మెరిట్ ఆధారంగా నియమితులమైన తమకు కనీస వేతనాలు (మినిమం టైం స్కేలు) అమలుకు నోచుకోలేదని వివరించారు. వైద్యఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు న్యాయం చేస్తారనే నమ్మకంతో చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నామని నాయకులు తెలిపారు. ఎఫ్ఆర్ఎస్ ఆధారంగా అక్టోబర్ నెల జీతాలు చెల్లించారని, వచ్చే అతి తక్కువ జీతాలలో భారీస్థాయిలో కోత విధించటంతో ఉద్యోగులందరూ తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని వివరించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నెట్ సమస్యతో ఎఫ్ఆర్ఎస్ ఒక్కోసారి ఆలస్యమవుతోందని తెలిపారు. సెలవుల్లో ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ వేయాలనే ఆదేశాలు, షిఫ్ట్ డ్యూటీల్లో, వీక్లీ ఆఫ్, డే ఆఫ్ తదితర సందర్భాలలో ఎఫ్ఆర్ఎస్ నమోదు చేయకపోవడం వల్ల ఉద్యోగులకు ఆబ్‌సెంట్ నమోదు అవుతుందని వివరించారు. అప్లికేషన్ కొన్ని మారుమూల ప్రాంతాల్లో సరైన రీతిలో పనిచేయడం లేదని, నెమ్మదిగా లోడ్ అవుతోందని, కొన్నిసార్లు ముఖాన్ని గుర్తించలేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ఎఫ్ఆర్ఎస్ యాప్‌లో లోపాలను పూర్తిస్థాయిలో సవరించిన తదుపరి దాని ఆధారంగా జీతాలు చెల్లింపునకు అమలుచేయాలని విజ్ఞప్తిచేశారు. అక్టోబర్ 2024లో కోత విధించిన జీతాలను తిరిగి ఉద్యోగులకు చెల్లించాలని కోరారు.

డిఎంఅండ్‌హెచ్ఒకు వినతిపత్రం అందిస్తున్న ఎన్‌హెచ్ఎం నాయకులు

వినతిపత్రం అందించిన వారిలో నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ యూనియన్ నాయకులు శశిభూషణ్, రమేష్, వీరబ్రహ్మం, సురేష్, గోపీనాథ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

స్కిల్ సర్వేపై శిక్షణా తరగతుల్లో పాల్గొన్న సిబ్బంది

స్కిల్ సెన్సస్ సర్వేపై శిక్షణ

ప్రజాశక్తి -యంత్రాంగం

ఆనందపురం : స్కిల్ సెన్సస్ సర్వేపై సచివాలయ సిబ్బందికి ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ జానకి ఆధ్వర్యాన శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా స్కిల్ డెవలప్‌మెంట్ సిఇఒ గణేష్‌కుమార్ మాట్లాడుతూ, ప్రతి గ్రామంలోనూ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. 15 నుంచి 59 సంవత్సరాల మధ్య గల వ్యక్తుల విద్యార్హత్వలు, ఉద్యోగ అనుభవం, ఉద్యోగ ఆసక్తులను సేకరించేందుకు ఈ సర్వే చేస్తున్నట్లు తెలిపారు. అన్ని జిల్లాల్లో నవంబర్ 2వ వారంలో ఈ సర్వే ప్రారంభమవుతుందని చెప్పారు. రాష్ట్రంలో యువతలో నైపుణ్యాలను గుర్తించి, వారికి అవసరమైన నైపుణ్యాభివృద్ధిని అందించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలకు కావల్సిన అర్హత కలిగిన మానవవనరులను అందించడమే ఈ సర్వే ఉద్దేశమని చెప్పారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.జానకి, మాస్టర్ ట్రైనర్ డి.శివసంపత్‌కుమార్, గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి శిక్షణ

భీమునిపట్నం : మండలం, జివిఎంసి నాలుగు వార్డుల సచివాలయ సిబ్బందికి నైపుణ్య సర్వే పేరిట సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. జిల్లా స్థాయిలో వివిధ అంశాలపై శిక్షణ పొందిన ట్రైనీలు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఎన్.హనుమంతరావు, జోనల్ కమిషనర్ పిల్లి ప్రేమ ప్రసన్న వాణి మాట్లాడుతూ, శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను ఆచరణలో పెట్టాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అపోలోలో 'సిఎఆర్-టి' సెల్ థెరపీ
- బ్లడ్ కేన్సర్ చికిత్సలో విప్లవాత్మక చర్య
- డాక్టర్ రాకేష్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమంగా అపోలో కేన్సర్ సెంటర్లలో కేన్సర్ చికిత్స కోసం సిఎఆర్-టి సెల్ థెరపీని అందుబాటులోకి తెచ్చినట్లు డాక్టర్ రాకేష్‌రెడ్డి బోయా తెలిపారు. ఈ థెరపీని సంప్రదాయ చికిత్సలు విఫలమైనప్పుడు ఉపయోగిస్తారని, కఠినమైన రక్త కేన్సర్‌కు విప్లవాత్మక చికిత్సగా దీనిని పరిగణించవచ్చని పేర్కొన్నారు. విశాఖపట్నంలోని అపోలో కేన్సర్ సెంటర్స్‌లో ఈ చికిత్స అందుబాటులో ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆమోదం పొందిన సిఎఆర్-టి సెల్ థెరపీలు సిడి19 యాంటిజెన్‌ను లక్ష్యంగా చేసుకుంటాయని తెలిపారు. ఈ చికిత్స ఇన్-పేషెంట్ విధానంగా ఉంటుందన్నారు. రోగి 7 నుంచి 15 రోజులు ఆసుపత్రిలో ఉండాలని తెలిపారు. భవిష్యత్తులో ఈ సెల్యులార్ థెరపీలు అభివృద్ధి చెందిన ఘన అవయవ కేన్సర్ల చికిత్సల్లో కూడా విస్తరించే అవకాశం ఉందన్నారు.

శీలానగర్ రహదారుల అభివృద్ధికి వినతి

ప్రజాశక్తి- గాజువాక : శీలానగర్‌లో రహదారులను అభివృద్ధి చేయాలని కోరుతూ జివిఎంసి కమిషనర్ సంపత్‌కుమార్‌కు సోమవారం శీలానగర్ అవ్ కీపింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు వై.సత్యవతి ఆధ్వర్యాన వినతిపత్రం అందజేశారు. రోడ్లన్నీ గోతులుగా ఉన్నాయని వివరించారు. కాలువలను అభివృద్ధి చేయకపోవడంతో నీరు నిల్వ చేరి దోమలు పెరుగుతున్నాయని తెలిపారు.

జివిఎంసి కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సత్యవతి తదితరులు

కియా సర్వీస్ సెంటర్లు ప్రారంభం

మిథిలాపురి ఉడా కాలనీలో సర్వీస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : విశాఖపట్నంలోని కియా కార్ల వినియోగదారుల సౌకర్యార్థం కియా నూతన సర్వీస్ సెంటర్‌ను మధురవాడ సమీపంలోని మిథిలాపురి ఉడా కాలనీలో సోమవారం సీనియర్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బి.బాలాజీ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ నెల 4 నుంచి 11వ తేదీ మధ్య సర్వీసింగ్ చేయించుకునే వారికి సంస్థ యాజమాన్యం పలు ప్రయోజనాలను ప్రకటించింది. ఈ పండుగ సందర్భంగా 36 ఉచిత పాయింట్ చెకప్‌లను టాప్ వాష్‌ను అందిస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఆర్ఎస్ఎపై 10 శాతం, యాక్సెసరీలపై ఐదు శాతం, ఎన్‌రిచ్‌మెంట్ కార్ కేర్‌పై 10 శాతం తగ్గింపుతో పాటు మరెన్నో సర్వీస్ ప్యాకేజీలను అందిస్తున్నామని పేర్కొన్నారు. మరిన్ని ఎక్స్‌క్లూజివ్ ఆఫర్లు, అపాయింట్‌మెంట్ కోసం దుర్గ (9154350580), వరప్రసాద్ (7997878619), మిథిలాపురి వుడా కాలనీ, ఐటీ రోడ్డులో ఉన్న లక్ష్మీ కియా సేవా కేంద్రాన్ని సందర్శించాలని కోరారు.

బిర్లా జంక్షన్‌లో

విశాఖ నగరంలోని బిర్లా జంక్షన్ వద్ద మరో సర్వీస్ సెంటర్‌ను స్థానిక పోలీసు ఉన్నతాధికారి దుర్గాప్రసాద్ ద్వారా ప్రారంభించారు. ఈ సెంటర్‌లో కూడా పైచెప్పిన ప్రయోజనాలను అందించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. మరిన్ని వివరాలు, అపాయింట్‌మెంట్ కోసం 7997950725, 7997450022, 9281054915 నెంబర్లను, బిర్లా జంక్షన్‌లోని లక్ష్మీ కియా సర్వీస్ సెంటర్‌ను సందర్శించాలని కోరారు.

బిర్లా జంక్షన్‌లో సర్వీస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న దుర్గాప్రసాద్

అవగాహన సదస్సులో గర్భిణులు, బాలింతలు

అయోడిన్ ఉప్పుపై అవగాహన

ప్రజాశక్తి-మాధవధార : జివిఎంసి 51వ వార్డు పరిధి గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అయోడిన్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ సోమవారం అవగాహన కల్పించారు. అయోడిన్ లోపాల వల్ల కలిగే శారీరక రుగ్మతలను వివరించారు. ఈ సందర్భంగా సిడిపిఒ రమణకుమారి మాట్లాడుతూ, అయోడిన్ ఉప్పు వాడకం పిల్లల శారీరక, మానసిక వృద్ధికి ఊతమని పేర్కొన్నారు. పిల్లల్లో సరైన పెరుగుదల, సంగ్రహణ శక్తి, జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మద్రిపాలెం సెక్టర్ సూపర్‌వైజర్ జె.ఎన్.టి.జ్యోతి, మహిళా పోలీస్ ఎస్.వరలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ మౌలా బీబీ తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌కు వినతులు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలు కార్యాలయాల్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు సమస్యలపై వినతులు అందాయి.

పద్మనాభం : పద్మనాభం మండల కాంప్లెక్స్‌లోని ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎంపిపి కె.రాంబాబు వినతులు స్వీకరించారు. పలు సమస్యలపై 100 వినతులు వచ్చినట్లు ఎంపిడిఒ ఎం.విజయ్‌కుమార్ తెలిపారు. హౌసింగ్ శాఖకు సంబంధించి 80, పంచాయతీరాజ్ శాఖకు 7, నీటిపారుదల శాఖకు మూడు, విద్యుత్, ఆర్ అండ్ బి కి సంబంధించి చేరొకటి, రెవెన్యూ శాఖకు సంబంధించి 8 విజ్ఞప్తులు అందినట్లు పేర్కొన్నారు.

సీతమ్మధార : జివిఎంసి జోన్ 3 కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ఐదు అర్జీలు వచ్చినట్లు జోనల్ కమిషనర్ శివప్రసాదరావు తెలిపారు. టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి 2, బర్త్ సర్టిఫికెట్‌కు ఒకటి, వాట్సాప్ ఫిర్యాదులు రెండు వచ్చినట్లు పేర్కొన్నారు.

అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌కు నాలుగు అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ రమేష్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రేమలత, విఆర్ఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా నెట్ బాల్ పోటీలు

బహుమతులు అందుకుంటున్న విజేతలైన బాలికలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన స్థానిక సన్ స్కూల్లో సోమవారం ఉమ్మడి విశాఖ జిల్లాలోని 17 ఏళ్ల లోపు బాలబాలికలకు నెట్ బాల్ పోటీలు జరిగాయి. విశాఖ, అనకాపల్లి, మన్యం జిల్లాల నుంచి సుమారు 200 మంది బాలబాలికలు పాల్గొన్నారు. బాలికల విభాగంలో మొదటి స్థానంలో కణితి జెడ్పీ హైస్కూల్, రెండో స్థానంలో మధురవాడ, ది గ్లోబ్ స్కూల్, మూడో స్థానంలో నడుపూరు జెడ్పీ హైస్కూల్ నిలిచాయి. బాలుర విభాగంలో మొదటి స్థానంలో మధురవాడ ది గ్లోబ్ స్కూల్, రెండో స్థానంలో నడుపూరు జెడ్పీ హైస్కూల్, మూడో స్థానంలో ఉక్కునగరం శ్రీష్టి స్కూల్ నిలిచినట్లు ఎస్‌జిఎఫ్ నెట్ బాల్ పోటీల ఇన్‌ఛార్జి లలిత్‌కుమార్ తెలిపారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఎంపికైన బాలబాలికలు నెల్లూరు, చిత్తూరులో త్వరలో జరుగు రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ముందుగా ఈ పోటీలను సన్ స్కూల్ కరస్పాండెంట్ కె.శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు ప్రారంభించారు.

టిపిఎస్, టిపిఒ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి జోన్ 3 పట్టణ ప్రణాళిక విభాగంలో టిపిఎస్‌గా సిహెచ్ నారాయణరావు, టిపిఒగా వి.వాణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రణాళికా విభాగంలో అధికారులను కలుపుకొని సమన్వయంతో ముందుకు వెళ్తామని తెలిపారు. బిల్డింగ్ నిర్మాణదారులు ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరపాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం జోనల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

సమస్యలపై విఆర్‌ఎల ధర్నాలు

అనకాపల్లి కలెక్టరేట్ వద్ద ధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు నేత కోటేశ్వరరావు

ప్రజాశక్తి-అనకాపల్లి : గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ, విఆర్‌ఎలకు నిబంధనలకు విరుద్ధంగా నైట్ డ్యూటీలు, ఇసుక, రైస్ మిల్లుల వద్ద డ్యూటీలు రద్దు చేయాలని కోరారు. తెలంగాణాలో మాదిరిగా పేస్కేలు అమలు చేయాలని, అర్హతలను బట్టి విఆర్‌ఓ, అటెండర్, వాచ్‌మెన్, రికార్డు అసిస్టెంట్ డ్రైవర్ ఇతర పోస్టుల్లో ప్రమోషన్‌పై నియమించాలని కోరారు. నామినీలను విఆర్‌ఎలుగా గుర్తించాలని కోరారు.

సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకరరావు మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వ హయాంలో వేతనాల కోసం విజయవాడలో ధర్నా చేసిన విఆర్‌ఎలకు సంఘీభావం తెలిపిన అప్పటి విపక్షనేత, నేటి సిఎం చంద్రబాబు అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు రూ.15వేల వేతనంతోపాటు పేస్కేలు అమలు చేయాలని కోరారు. దీనిపై రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఆరుసార్లు, సిసిఎల్‌ఎకు మూడుసార్లు వినతులిచ్చినా స్పందన లేకపోవడం అన్యాయమన్నారు. కూటమి ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న విఆర్‌ఎలు న్యాయం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ ధరలు, ఛార్జీల భారం విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో అరకొర వేతనాలతో విఆర్‌ఎల జీవనం దుర్భరంగా గడుపుతున్నారని, వారికిచ్చిన మాట ప్రకారం న్యాయం చేయాలన్నారు. ధర్నాలో విఆర్‌ఎ సంఘం జిల్లా అధ్యక్షులు కె.రవికుమార్, కార్యదర్శి ఎన్.గంగాధరరావు., శాంతకుమారి, సింహాచలం, జిల్లా కోశాధికారి ఎన్ సంతోష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పి నరేంద్ర, జాయింట్ సెక్రటరీ ఎం. దేవిడ్, డివిజన్ అధ్యక్షులు వి అప్పారావు, కార్యదర్శులు జి పరదేశి నాయుడు, వి రమణ పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ సోమవారం ధర్నా నిర్వహించారు. తక్షణం కూటమి ప్రభుత్వం విఆర్‌ఎలకు పే స్కేల్ అమలు చేయాలని, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ (విఆర్‌ఓ), అటెండర్, వాచ్‌మ్యాన్, డ్రైవర్ పోస్టులకు ప్రమోషన్లు వర్తింపజేయాలని, నామినీ విఆర్‌ఎలను గ్రామ రెవెన్యూ సహాయకులుగా (విఆర్‌ఎ) గుర్తించాలని, తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా జీతాలు చెల్లించాలని నినాదాలు చేశారు ఈ సందర్భంగా సంఘం విశాఖ జిల్లా గౌరవాధ్యక్షులు పి.వెంకటరావు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం సచివాలయాల పేరుతో గ్రామ రెవెన్యూ సహాయకులకు అన్యాయం చేసిందని విమర్శించారు. రెవెన్యూ వ్యవస్థలో కీలకమైన విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ సహాయకుల డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఈ నెల 18లోగా సమస్యలను పరిష్కరించకుంటే చలో సిసిఎల్‌ఎ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.సత్యం, పద్మనాభం మండలం అధ్యక్ష, కార్యదర్శులు పి.సాధు, ఎస్.వరం, నాయకులు నానాజీ తదితరులు పాల్గొన్నారు.

విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విఆర్‌ఎల ధర్నా

రాజకీయాలకతీతంగా పనిచేయాలి

మండల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుందరపు

ప్రజాశక్తి -మునగపాక: పార్టీలతో సంబంధం లేకుండా ప్రజా ప్రతినిధులు పనిచేయాలని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మళ్ల జయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతోనే అధికారులు, నాయకులు పనిచేయాలన్నారు. తాను నిస్వార్థంగా అలా చేయలేని పక్షంలో రాజీనామా చేసి వైదొలుగుతానన్నారు. ప్రజాసమస్యలను పరిష్కరించి, గ్రామాలను అభివృద్ధి ధ్యేయంగా పనిచేసి సూపర్ అనిపించుకోవాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. సమావేశంలో జెడ్‌పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, ఎంపిడిఓ ఉషారాణి, తహశీల్దార్ ఆదిమహేశ్వరరావు సర్పంచులు, ఎంపిటిసిలు,, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం

- యలమంచిలి కాంగ్రెస్ ఇన్‌ఛార్జి అనంతరావు

తనకాల అనంతరావు

ప్రజాశక్తి -అచ్యుతాపురం : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి తనకాల అనంతరావు అన్నారు. ఎలమంచిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా తనను ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నియమించడంపై హర్షం వ్యక్తం చేసిన అనంతరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పాల సేకరణ ధర తగ్గించడం వల్ల పాడిరైతులు నష్టపోతున్నారన్నారు. శిథిలావస్థలో ఉన్న అచ్యుతాపురం అనకాపల్లి రహదారి పునర్నిర్మాణం చేపట్టాలని కోరారు. . విద్యుత్ ఛార్జీల భారం తగ్గించాలన్నారు.

కాంగ్రెస్ సమన్వయకర్తగా వెంకటరావు

గూనూరు వెంకటరావు

ప్రజాశక్తి-చోడవరం : కాంగ్రెస్ పార్టీ చోడవరం నియోజకవర్గం సమన్వయ కర్తగా చోడవరానికి చెందిన గునూరు వెంకటరావు నియామకమయ్యారు. ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్. షర్మిలారెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు మీసాల సుబ్బన్నకు కృతజ్ఞతలు చోడవరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో పర్యటించి ప్రజా సమస్యలపై పోరాటం సాగిస్తామని వెంకటరావు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వెంకట రావును అభినందించారు.

రైతుసంఘ నేతలపై ఎమ్మెల్యే 'సుందరపు' వైఖరి దుర్మార్గం

ప్రజాశక్తి- దేవరాపల్లి : విశాఖ డెయిరీ తగ్గించిన ఆవుపాల సేకరణ ధరను పెంచే విధంగా డెయిరీ యాజమాన్యంపై ఒత్తిడి చేయాలని వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన రైతుసంఘం నేతలు, పాడిరైతులను దుర్భాషలాడి విరుచుకుపడిన రైతు ద్రోహి ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్‌కు పుట్టగతులు ఉండవని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న హెచ్చరించారు. ఆదివారం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, కోశాధికారి గండినాయనబాబు తదితరులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించగా, వారిని అవమానించే విధంగా మాట్లాడటం, వ్యవహరించడం తగదన్నారు. దీన్నిబట్టి రైతులపై ఎమ్మెల్యే సుందరపునకు ఎంత ప్రేమ ఉందో స్పష్టమౌతోందన్నారు.

విశాఖ డెయిరీ ఆవుపాలు సేకరణ ధర లీటరుకు రూ.3 తగ్గించడంపై ఎమ్మెల్యే వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తిని కలిసి వినతిపత్రం సమర్పిస్తే ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. రైతులు, రైతుసంఘం నేతల పట్ల అసభ్యకరంగా వ్యవహరించిన సుందరపు వంటి వారికి భవిష్యత్తు ఉండదని ఆగ్రహం వ్యక్తం చేశారు,

చోడవరం: పాల రైతులను అవమానించేలా ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ వ్యాఖ్యలు చేయడం సరికాదని, రైతులు పట్ల ఎమ్మెల్యే వైఖరి మార్చుకోవాలని రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయన బాబు, ఉపాధ్యక్షులు ఎన్‌వి నాయుడు మండిపడ్డారు. ఆవు పాల సేకరణ ధర తగ్గించడానికి వ్యతిరేకిస్తూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించేందుకు వెళ్లిన రైతు సంఘం నాయకులపట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎమ్మెల్యే వైఖరికి నిదర్శనం అన్నారు.

తక్షణమే రైతులపై, రైతు నాయకుల పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాసంఘాలను విమర్శించే అర్హత ఎమ్మెల్యేకు ఎక్కడదని ప్రశ్నించారు. ఎన్నో ఏళ్లగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న రైతు సంఘం నాయకులను దూషించడం విజయకుమార్‌కు తగదని హెచ్చరించారు.

రైల్వే పార్శిల్ కార్యాలయాన్ని పునరుద్ధరించాలి

ఆందోళన చేస్తున్న వైసిపి నేతలు

ప్రజాశక్తి.-అనకాపల్లి : అనకాపల్లి రైల్వే స్టేషన్‌లో మూసేసిన పార్సిల్ కార్యాలయాన్ని వెంటనే పునరుద్ధరించాలని వైసిపి నేతలు డిమాండ్ చేశారు. సోమవారం ముందుగా రింగ్ రోడ్‌లోని పార్టీ కార్యాలయం నుంచి పెద్దఎత్తున వైసిపి శ్రేణులు రైల్వే స్టేషన్ వరకు ఊరేగింపుగా వెళ్లి అక్కడ ఆందోళన చేపట్టారు.రైల్వేస్టేషన్‌లోకి వెళ్లేప్రయత్నం చేయగా, రైల్వే పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం పదిమందికి అనుమతివ్వడంతో రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్, దంతులూరి దిలీప్‌కుమార్, పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, జాజుల రమేష్, ఎంపిపి గొర్లి సూరిబాబు, మలసాల కిషోర్ తదితరులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ఉన్న పార్సిల్ కార్యాలయాన్ని మూసేయడం వల్ల వ్యాపారులతోపాటు గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు ఇక్కడ పనిచేస్తున్న హమాలీలు కుటుంబాలతో రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. గత ఎంపి బివి.సత్యవతి చొరవతో అనకాపల్లి జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ అభివృద్ధి జరిగిందని, ఇపుడు ఉన్న సౌకర్యాలను తొలగించడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద, కెఎం నాయుడు, కలగా గున్నయ్య నాయుడు, పీలా శ్యాం, కోరుకొండ రాఘవ, మలసాల కుమార్ రాజా, కొల్లిమల్ల గోవింద, గుండా రమేష్ గుప్తా, దాడి నారాయణరావు, ఏడువాకల నారాయణరావు, పాల్గొన్నారు.

బాలికల హాస్టల్‌కు రాంకీ ఫౌండేషన్ వితరణ

ప్రజాశక్తి - పరవాడ: మండల కేంద్రం పరవాడలోని ప్రభుత్వ బాలికల వసతి గృహానికి రాంకీ ఫౌండేషన్ ఐదు ఇనుప సెల్ఫులు, వంట పాత్రలు, స్టవ్, గ్రైండర్‌ను సోమవారం అందజేశారు. ఈసందర్భంగా రాంకీ ఫార్మా డిజిఎం గిరిధర్ బక్షి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలోనూ రాణిస్తున్నారని, ఇక్కడి హాస్టల్ విద్యార్థులు కూడా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.. రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న వసతులతోపాటు రాంకీ ఫౌండేషన్ తమ వంతు సామాజిక బాధ్యతగా బిసి, ఎస్‌సి హాస్టళ్లకు అవసరమైన సౌకర్యాలను సమకూరుస్తుందన్నారు. గతేడాది టెన్త్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు హాస్టళ్ల వారీగా ఉపకార వేతనాలు మంజూరు చేశామన్నారు. హాస్టల్ వార్డెన్ సుజాత మాట్లాడుతూ గతంలో కూడా రాంకీ ఫౌండేషన్ తమ హాస్టల్‌కు ఫ్యాన్లు, ట్యూబులైట్లు, ఎల్ఈడి బల్బులు అందజేశారన్నారు. కార్యక్రమంలో రాంకీ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, రాజేశ్వరి పాల్గొన్నారు.

వితరణ అందజేస్తున్న రాంకీ ఫౌండేషన్ ప్రతినిధులు

అక్రమ విద్యుత్ కనెక్షన్ తొలగింపు

ప్రజాశక్తి-. అనకాపల్లి :పట్టణంలోని ముదిరాజ్ కాలనీ రామాలయం మంచినీటి బావిలో అక్రమంగా వేసిన బోరు విద్యుత్తు కనెక్షన్‌ను విద్యుత్ శాఖ అధికారులు తొలగించారు.కొన్నేళ్లుగా గవరపాలేనికి చెందిన బుద్ధ రమణాజీ ముదిరాజ్ కాలనీ రామాలయం మంచినీటి బావిలో 5హెచ్‌పి అమర్చి, అక్రమ విద్యుత్ కనెక్షన్‌తో సొంతంగా వ్యవసాయ అవసరాలకు వినియోగించుకుంటున్నారన్నారు. దీంతో కాలనీలోని 200కుటుంబాలకు నీరు అందడం లేదని కాలనీకి చెందిన చింత ఓం శివ ఎపిట్రాన్స్‌కో సిఎండి, కలెక్టర్, గ్రౌండ్ వాటర్ అధికారి, ఆర్‌డిఒ, జీవీఎంసీ కమిషనర్, తహశీల్దార్ ఇతర అధికారులకు రెండేళ్లుగా ఫిర్యాదు చేయగా, ఎట్టకేలకు స్పందించిన కలెక్టర్ ఆదేశాలతో వాల్టా చట్టం కింద అక్రమ విద్యుత్ కనెక్షన్‌ను తొలగించారు. రమణాజీ నోటీసులు తీసుకోకపోవడంతో మోటార్ షెడ్ తలుపులకు అంటించి వెళ్లిపోయారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'అభిజిత్'సమస్యను పరిష్కరించకుంటే
అచ్యుతాపురం దిగ్బంధం

ఆందోళనలో మాట్లాడుతున్న సిఐటియు నేత గనిశెట్టి

ప్రజాశక్తి- అచ్యుతాపురం :అభిజిత్ పరిశ్రమ అక్రమ లేఆఫ్‌తో నెలకొన్న కార్మికుల సమస్యలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి పట్టించుకోలేదని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిసెట్టి సత్యనారాయణ మండిపడ్డారు. సోమవారం సెజ్‌లోని అబిజిత్ పరిశ్రమ వద్ద కార్మికులు చేపడుతున్న ఆందోళనకు సంఘీభావం తెలిపిన గనిశెట్టి మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమ పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరిని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం కార్మికుల పక్షాన ఉందా, లేదా యాజమాన్యం పక్షాన ఉందా అని ప్రశ్నించారు. అభిజిత్ పరిశ్రమ అక్రమ లే అవ్ ప్రకటించినట్లు డెవలప్మెంట్ కమిషనర్ ప్రకటించినప్పటికీ దీనిపై లేబర్ అధికారులు యాజమాన్యంపై ఎందుకు చర్యలు చేపట్టలేదని ప్రశ్నించారు. ఆర్థిక సమస్యతో సతమతమవుతున్న కార్మికులకు వెంటనే బకాయి వేతనాలను, బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండు రోజులలో సమస్య పరిష్కరించకుంటే అచ్యుతాపురం దిబ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఆందోళనలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము కార్మికులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కేరమ్స్ పోటీలకు గురుకుల విద్యార్థులు

రాష్ట్రస్థాయి కేరమ్స్ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు

ప్రజాశక్తి- సబ్బవరం. :మండల కేంద్రంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కేరమ్స్ పోటీలకు ఎంపికయినట్లు ప్రిన్సిపల్ ఎన్.రామకృష్ణ తెలిపారు.ఉమ్మడి విశాఖ జిల్లా, సారధి విద్యాలయంలో గత 28న జరిగిన కేరమ్స్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు అండర్-14 విభాగంలో జె.కిరణ్ కుమార్, జె.నిషాల్, అండర్- 17 విభాగంలో పి.రాము, ఎం.లలిత్ కుమార్, అండర్ 19 విభాగంలో జె.చిన్న అచ్చారావు, జి.కమలాకర్ మొత్తం ఆరుగురు విద్యార్థులు ఎంపికయినట్లు తెలిపారు. విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చిన పిఇటి సిఎల్ఎన్.ప్రసాద్, వి.సూర్యనారాయణలను అభినందించారు.

రాష్ట్రస్థాయి ఈత పోటీలకు సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు

రాష్ట్రస్థాయి ఈత పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాఠశాల సిఇఒ

ప్రజాశక్తి- పరవాడ: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ఈత పోటీలలో సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు జి. ధార్మిక, ఐ వైష్ణవి, బి.లాస్య వర్షిత, స్మృతి రాణి, జి.రోషిణి, ఆర్. తేజ, జి. తరుణ్, జె. జయదీప్ ప్రతిభ కనబరిచారనిపాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి తెలిపారు. ఈనెల 5,6,7 తేదీలలో నర్సరావుపేట (పల్నాడు)లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనేందుకు ఎంపికయ్యారన్నారు. ఈసందర్భంగా క్రీడాకారులు, కోచ్ హరినాథ్ రెడ్డిని సంస్కృతి గ్లోబల్ స్కూల్ సిఇఒ కె. నిశాంత్ అభినందనలు తెలిపారు. రాష్ట్రపోటీల్లో క్రీడాకారులు రాణించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు .

80వ వార్డులో టిడిపి సభ్యత్వ నమోదు

టిడిపి సభ్యత్వ నమోదులో పాల్గొన్న నేతలు

ప్రజాశక్తి- అనకాపల్లి : జివిఎంసి 80వ వార్డు 232 బూత్ పరిధిలోని కర్రి వారి వీధిలో సోమవారం తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి, బొడ్డేడ మురళి ఆధ్వర్యంలో వార్డు అధ్యక్షులు బొడ్డేడ జోగి నాయుడు,కర్రి మల్లేశ్వరరావు పాల్గొని టిడిపి సభ్యత్వ నమోదు చేపట్టారు..ఈ సందర్భంగా జోగినాయుడు మాట్లాడుతూ వాట్సాప్, టెలిగ్రామ్, ఆన్‌లైన్‌లో టిడిపి సభ్యత్వం నమోదు, రెన్యువల్ చేసుకోవచ్చని, రూ. 100 రుసుము చెల్లించి సభ్యులుగా చేరితే రూ. 5 లక్షల ప్రమాద బీమాతోపాటు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయన్నారు. బొడ్డేడ మురళి మాట్లాడుతూ రికార్డుస్థాయిలో సభ్యత్వనమోదు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మల్లేశ్వరరావు, కర్రి సన్యాసి అప్పారావు, కర్రి గంగాధర్ రావు, కర్రి బలరాం, కర్రి అప్పలనాయుడు, కర్రి జగ్గారావు, పొలిమేర ఖాన్, కర్రి ఈశ్వరరావు కర్రి శ్రీను మహిళలు పాల్గొన్నారు.

భారీ వాహన రాకపోకలను నియంత్రించండి

మాట్లాడుతున్న వైసిపి నేత ప్రసాద్

ప్రజాశక్తి- మునగపాక: అనకాపల్లి, అచ్యుతాపురం రోడ్డు మార్గంలో భారీ వాహనాలను నియంత్రించి ప్రజలు ప్రాణాలను కాపాడాలని కోరుతూ వైసిపి అనకాపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు మార్గంలో పరిమితికి మించి లోడుతో భారీ వాహనాలు అతివేగంగా వెళుతుండడం ఇతర వాహనదారులు, ప్రయాణికులకు ఈ మార్గం ప్రాణ సంకటంగా మారిందన్నారు. ఈ రోడ్డు మార్గంలో మునగపాక, హరిపాలెం వద్ద బ్రిటీషర్ల హయాంలో నిర్మించిన బ్రిడ్జిలు శిథిలావస్థలో ఉండటంతో భారీ వాహనాల వల్ల ఏ క్షణమైనా కూలిపోయే ప్రమాదం పొంచి ఉందన్నారు. 80 టన్నుల నుంచి 100 టన్నుల లోడుతో వేలాది వాహనాలు నిత్యం తిరుగుతుండడంతో రోడ్డు ధ్వంసమైపోతోందని, వెంట భారీ వాహనాలను కట్టడి చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో మునగపాక, అచ్యుతాపురం గ్రామాల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జనావాసాల్లోని డంపింగ్ యార్డును తరలించాలి

డిఎల్‌డిఒ మంజులవాణికి వినతిపత్రం ఇస్తున్న వీరుయాదవ్

ప్రజాశక్తి-అనకాపల్లి : పట్టణ నడిబొడ్డున, జివిఎంసి జోనల్ కార్యాలయ ఆవరణలో స్థానికులకు ఇబ్బందికరంగా ఉన్న డంపింగ్ యార్డ్‌ను తక్షణమే తరలించాలని కోరుతూ అనకాపల్లి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పాత్రపల్లి వీరు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 12 ఏళ్లుగా జివిఎంసి జోనల్ కార్యాలయ ఆవరణలో, హైస్కూల్‌కు చేరువలో అనధికారికంగా ఉన్న డంపింగ్ యార్డు తరలించాలని, కలెక్టర్, జివిఎంసి కమిషనర్, ఇతర అధికారులు, నేతలకు ఎంత మొరపెట్టుకున్నా కనీసం చలనం రాలేదన్నారు.

కొత్తగా వచ్చిన జివిఎంసి డాక్టర్ సంపత్ కుమార్ క్లోజ్ కాంపేక్టర్ వాహనాల్లోకి డంపింగ్ చేసి, కాపులుప్పాడు డంపింగ్ యార్డ్‌కు తరలిస్తారని చెప్పుతున్నారే తప్ప, ప్రజలకు ఇబ్బందికరంగా డంపింగ్‌యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం లేదన్నారు.దీనిపై జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి మొల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణానికి విరాళం

విరాళం అందజేస్తున్న దాతలు

ప్రజాశక్తి. -సబ్బవరం : మండల కేంద్రంలోని శివాలయం నిర్మాణానికి కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా రావులమ్మపాలెం గ్రామానికి చెందిన శివరంజని బుక్స్ అండ్ ప్రింటర్స్, కళ్యాణ మండపం అధినేత సబ్బవరపు పైడం నాయుడు, దంపతులు రూ.50,116 ఆర్థిక సహాయం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. అలాగే సబ్బవరం గ్రామానికి చెందిన మైసర్ల అప్పలరాజు రూ. 10,116 ఆర్థిక సహాయాన్ని కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా పైడం నాయుడు, అప్పలరాజులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. బర్ల రమణ, గెడ్డం కృష్ణ, దంగేటి నాని, దంగేటి ప్రకాష్, గెడ్డం రమణ, చింతల శ్రీను, కొల్లి కృష్ణ పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యంపై ఆశాలకు శిక్షణ

ప్రజాశక్తి - అనకాపల్లి : ప్రాచీన ఆయుర్వేద వైద్య విధానం ద్వారా ఎన్నో మానసిక రుగ్మతలను, వ్యాధులను తగ్గించవచ్చని ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి ఆయుర్వేద వైద్యురాలు కె.లావణ్య అన్నారు. సోమవారం మండలంలోని తగరంపూడి పిహెచ్‌సిలో ఆశాలకు ఆయుర్వేద విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్య విధానాలు, ఆహార పద్ధతులు, జీవన విధానంలో రుగ్మతలు తొలగించే విధానం, మెడిసినల్ ప్లాంట్స్‌పై వివరించారు. అలాగే ప్రాణాయామం, ధ్యాన పద్ధతులను యోగ టీచర్ బి.అప్పారావు చేసి చూపించారు. ఆయుర్వేద వైద్య పుస్తకాలను పంపిణీ చేశారు. పిహెచ్‌సి డాక్టర్ నీలిమ, సిబ్బంది పాల్గొన్నారు.

కార్తీకంలో పటిష్ట పోలీస్ బందోబస్తు

ఎస్‌పి తుహిన్ సిన్హా

ప్రజాశక్తి- అనకాపల్లి :కార్తీక మాసం సందర్భంగా నదులు, సముద్రతీర ప్రాంతాలలో పుణ్యస్నానాలకు వెళ్లే భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముఖ్యమైన ప్రాంతాలలో పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పి తుహిన్ సిన్హా సూచించారు. సముద్ర తీర ప్రాంతాల వద్ద స్థానిక పోలీసులతో పటిష్టమైన భద్రతా చర్యలతో పాటు యాత్రికుల రక్షణకు గజ ఈత గాళ్ళను నియమించారు. పోలీసు శాఖ హెచ్చరికలు, సూచనలను పాటిస్తూ క్షేమంగా స్నానాలను ఆచరించాలని భక్తులకు సూచించారు. పోలీసు నిబంధనలను పాటించకపోయినా, భక్తులకు ఇబ్బంది కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పి హెచ్చరించారు. పోలీసు స్టేషను పరిధిలోని ముఖ్యమైన శివాలయాలను గుర్తించి, బందోబస్తు ఏర్పాటు చేయాలని, దొంగతనాలు జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్తీక వనసమారాధనలు, పిక్నిక్ స్పాట్‌లలో పెట్రోలింగు, బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఈవ్ టీజింగ్స్, చైన్ స్నాచింగ్స్, యువత మధ్య గొడవలు, కొట్లాటలు జరగకుండా చూడాలని, అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశించారు.

పిజిఆర్ఎస్ అర్జీలపై సత్వర చర్యలు

సమస్యలను వింటున్న జాయింట్ కలెక్టర్ జాహ్నవి

ప్రజాశక్తి-అనకాపల్లి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)లో వచ్చిన అర్జీలపై సకాలంలో చర్యలు తీసుకోవాలని జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్‌లో వచ్చిన వివరాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడాలని, అర్జీలు రీ ఓపెన్ కాకుండా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డిఆర్ఓ బి. దయానిధి, ఎస్‌డిసి సుబ్బలక్ష్మి, హౌసింగు పీడీ శ్రీనివాసరావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

పోలీసు గ్రీవెన్స్‌కు 30 ఫిర్యాదులు

అనకాపల్లి :ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాలని ఎస్పి తుహిన్ సిన్హా అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ఎస్‌పి, ఎఎస్‌పిలు పాల్గొని ప్రజల నుంచి ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, ఎస్పి హామీనిచ్చారు. ఎఎస్‌పిలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణంపై హర్షం

ప్రజాశక్తి -అచ్యుతాపురం : పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా అచ్యుతాపురం కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద రూ.2.50లక్షలతో సిమెంట్ కాంక్రీట్ రోడ్డును నిర్మించారు. రహదారి నిర్మాణ పనులను టిడిపి మండల శాఖ అధ్యక్షులు జనపరెడ్డి నరసింహారావు, జనసేన మండల నాయకులు ద్వారపురెడ్డి బాబ్జి, టిడిపి అచ్చుతాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు కూని శెట్టి రమణ, తదితరులు ప్రారంభించారు. సిసి రోడ్డు నిర్మాణంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పల్లె పండగలో నిర్మించిన సిసి రోడ్డు

వెంకన్న ఆలయాన్ని అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని హెూం మంత్రి వంగలపూడి అనిత కోరారు. తిరుమలలో సోమవారం టీటీడీ ఈవో శ్యామలరావుతో ఉపమాక వెంకన్న ఆలయ అభివృద్ధిపై చర్చించారు. ఆలయ చరిత్రను ఈవోకు వివరించారు. ముఖమండపం, ఆస్థాన మండపం, రాజగోపురం, నడకదారి, మెట్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేపట్టాలరి అనిత తెలిపారు. వేణుగోపాల స్వామి ఆలయంలో కొత్తగా మూడు రాజగోపురాలను ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ షెడ్డు, రోడ్ల విస్తరణ, అన్నదాన భవనం, గోశాల నిర్వహణ, గోవుల పోషణ, పుష్కరిణి అభివృద్ధి పరచాలని, డార్మెటరీ, విశ్రాంతి గదులు, మంచినీటి వసతి, కేశఖండనశాల నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఆలయంలో కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టాలన్నారు. ముందుగా వెంకన్నను దర్శించుకున్నారు. హెూం మంత్రి అనిత ఆధ్వర్యంలో వెంకన్న ఆలయం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని ఆలయ మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ స్థానిక విలేకరులకు తెలియజేశారు.

ఇఒతో చర్చిస్తున్న మంత్రి అనిత

వినతిపత్రం చూపుతున్న నాయకులు

శ్మశానవాటిక, రోడ్డు ఆక్రమణపై వినతి

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: మండలంలో మేజర్ పంచాయతీ వేములపూడి గ్రామంలో దళితులకు చెందిన శ్మశాన వాటిక, రోడ్డు స్థలం కబ్జాకు గురవుతుందని స్థానిక దళితులు సోమవారం ఆర్డీవోకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్మశాన వాటికకు సంబంధించిన హద్దులను రెవిన్యూ సిబ్బంది గుర్తించి సర్వే చేయాలన్నారు. విలువైన స్థలాలను అక్రమార్కులు ఆక్రమిస్తున్నారని, రాబోయే కాలంలో ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. శ్మశాన వాటికలో ప్రహరీ గోడ నిర్మించి బోరుబావి ఏర్పాటు చేయాలన్నారు.

అపారిశుధ్యంగా ఉత్తరవాహిని నదీ తీరం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: ఏటా శివరాత్రి, కార్తీక మాసం సమయంలో భక్తులు ఉత్తరవాహిని నదిలో పుణ్యస్నానాలు ఆచరించి ఆ పక్కనే దక్షిణదిశగా కొలువై ఉన్న బ్రహ్మ లింగేశ్వర స్వామిని దర్శించుకుంటారు. ఉత్తరవాహిని ఒడ్డున గల పాకలపాడు గురుదేవుల ఆశ్రమంలో హెూమాలు, పూజలు, అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయి. ఉత్తరవాహిని నదీ తీరం అపారిశుధ్యం నెలకొంది. నదీ తీరంలో పారిశుధ్యం పూర్తిగా లోపించిందని భక్తులు తెలిపారు. భక్తులు మురుగులోనే స్నానం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వాడి పారేసిన పాలిథిన్ సంచులు, ప్లాస్టిక్ సీసాలు, విసిరేసిన వస్త్రాలతో అంతటా అపారిశుభ్రత నెలకొంది. ఉత్తర వాహిని కి చేరుకోవలసిన రోడ్లకు ఇరువైపులా పెరిగిన తుప్పలు తొలగించాల్సి వుంది. స్నాన ఘట్టాల వద్ద మరీ అధ్వానంగా ఉంది.

కలుషితంగా ఉన్న ఉత్తరవాహిని

'వైసిపి హయాంలోనే ఇసుక దోపిడీ'

ప్రజాశక్తి నర్సీపట్నం టౌన్:గత వైసీపీ హయాంలో గబ్బాడ ఇసుక రీచ్‌లో భారీ దోపిడి జరిగిందని, విచారణ చేసి రూ.18 కోట్లు ఫెనాల్టీ వేయడం జరిగిందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఈ విషయంను పక్కదోవ పట్టించే ప్రయత్నాలను మాజీ ఎమ్మెల్యే గణేష్ చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి పనులకు ఉచితంగా ఇసుక ఇస్తుందన్నారు. తాండవ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రూ.350కోట్ల పనుల నిమిత్తం మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను తీసుకొచ్చి శంకుస్థాపన చేశారని, ఆ పనులు ఏమయ్యాయో సమాధానం చెప్పాలన్నారు. కూటమి ప్రభుత్వం హయాంలో సర్సీపట్నం నియోజకవర్గంకు రూ.41 కోట్లు సీసీ రోడ్లకు కోసం వెచ్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రధాన కార్యదర్శి కొప్పాక కళ్యాణ్, మారిశెట్టి రాజా, చల్లా చిట్టిబాబు, వూడి త్రినాధ్, నాతవరం మండల యూత్ అధ్యక్షులు బైన మురళీ పాల్గొన్నారు.

చేపడుతున్న పనులు

చురుగ్గా సిసి రోడ్ల పనులు

ప్రజాశక్తి-గొలుగొండ:కూటమి ప్రభుత్వం సిసి రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడంతో మండలంలో పలు సీసీ రోడ్ల నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయి. ఇటీవల మండలానికి సిసి రోడ్ల నిర్మాణాల నిమిత్తం ఆరు కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది. లింగందొరపాలెం, లింగంపేట, చోద్యం, రావణాపల్లి తదితర గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలు కొన్ని పూర్తికాగా, మరి కొన్ని గ్రామాల్లో పనులు ప్రారంభమవుతున్నాయి.

శుభ్రం చేస్తున్న కార్మికులు

లింగంపేటలో 'స్వచ్ఛతా హీ సేవా'

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని లింగంపేట పంచాయతీలో సోమవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్ మాట్లాడుతూ, ప్రతీ ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్పీ రమణ, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో శివాలయాలు కిటకిట

ప్రజాశక్తి- రావికమతం: కార్తీక సోమవారం సందర్భంగా రావికమతం, మేడివాడ, కొత్తకోట, తదితర శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రావికమతం శివాలయంలో వేద పండితులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మహిళలు భారీ సంఖ్యలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు.

బుచ్చయ్యపేట :మండలంలో పలు శివాలయాల్లో సోమవారం భక్తులతో కిటకిటలాడాచయి. ది.బ్బిడి గ్రామంలో స్థానిక మాణిక్యాంబ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం ప్రథమ సోమవారం సందర్భంగా భక్తులు కుటుంబ సభ్యులతో శివుని దర్శనం చేసుకున్నారు. ఆలయ పూజారి దొంతుకుర్తి సన్యాసిరావు ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. వడ్డాది, బంగారు మెట్ట, మంగళాపురం, రాజా, సీతయ్యపేట గ్రామాలలోని శివాలయాలు కిటకిటలాడాయి.

బుచ్చయ్యపేటకు తరలివచ్చిన భక్తులు

శిక్షణ ఇస్తున్న ఎంపిడిఒ

సచివాలయ సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి-రావికమతం: మండల పరిషత్ కార్యాలయంలో నైపుణ్య గణనపై సోమవారం ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీడీవో బానోజీరావు మాట్లాడుతూ:, ప్రతి ఒక్కరి నైపుణ్య గణన ప్రభుత్వం నిర్దేశించిన యాప్ లో నమోదు చేయాలన్నారు. నైపుణ్యా గణనను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదని హితవు పలికారు. నైపుణ్య గణన మండల కోఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ప్రతి ఇంటికి సర్వే సిబ్బంది వెళ్లి సభ్యుల అందరి వివరాలు సేకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చేయవద్దని ఆర్‌డిఒ వి.వి రమణ అధికారులకు సూచించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం లో సోమవారం ప్రజా పిర్యాదుల వేదికలో వినతులు స్వీకరించారు. ఎక్కువ శాతం భూములకు సంబంధించిన ఆర్జీలు వచ్చినట్లుగా అధికారులు తెలియజేశారు.

సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలి

వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గొలుగొండ: సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికులు సంఘం పిలుపులో భాగంగా సోమవారం గొలుగొండ మండలం పాతకృష్ణదేవిపేట సచివాలయ ఉద్యోగులకు రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘ నాయకులు మేకా సత్యనారాయణ మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్‌లో 20వేల రూపాయలు పెట్టుబడి సాయం రైతులకు ఇచ్చి ఆదుకోవాలన్నారు. చెరువులను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిపిఐ సెక్రటరీ సాపిరెడ్డి బాబ్జి, గల్లా సన్యాసిరావు, చైతన్య మాస్టారు, బాబురావు, మండల మండల కార్యదర్శి మేక భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ :సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నేతలు ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ, తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు శివలంక కొండలరావు, ఉపాధ్యక్షుడు చోడే శ్రీనివాస్ చౌదరి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు గొల్లు గురు బాబు,లగుడు సత్యనారాయణ, శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-కె.కోటపాడు: సమాచార హక్కు చట్టం ప్రకారం పౌరులు అడిగే ప్రతి విషయానికి సంబంధిత అధికారులు సమాధానం ఇవ్వాలని స్థానిక వ్యవసాయ అధికారి సోమశేఖర్ అన్నారు. సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ చట్టంఉద్దేశాలు నియమ నిబంధనలు చట్టానికి లోబడి సమాచారాన్ని ఏ విధంగా అందించాలనే విషయాలను వివరించారు. పౌరులు అడిగిన సమాచారాన్ని 30 రోజుల్లోగా అందించాలన్నారు. దీనిపై వ్యవసాయ శాఖ సిబ్బంది అవగాహన పెంచుకోవాలని సూచించారు.

వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పాఠశాలలు, కాలేజీలు, హాస్టళ్ల వద్ద

పెట్రోలింగ్ నిర్వహించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: స్థానిక పాఠశాలలు, కాలేజీలు, సంక్షేమ హాస్టల్స్ వద్ద ఆర్టీసీ కాంప్లెక్స్ తదితర ప్రదేశాల్లో విద్యార్థినిలు ఈవ్ టీజింగ్ గురవుతున్నారని, ఆడపిల్ల రక్షణకు పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని రూరల్ సిఐ గోవిందరావుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రెసిడెంట్ గీతాకృష్ణ మాట్లాడుతూ, రోజురోజుకు విద్యార్థులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్, శివపురం మహిళా హాస్టల్‌ల వద్ద విద్యార్థినిలపై ఆకతాయులు ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతున్నారన్నారు. ఆకతాయిలపై కఠినమైన చర్యలు తీసుకుని ఇలాంటి వాటికి పాల్పడే వాళ్లపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. సీఐ స్పందిస్తూ దాడులకు పాల్పడుతున్న వాళ్లపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ ప్రెసిడెంట్ జనార్ధన్, రాజు, డివైఎఫ్ఐ నాయకులు గౌతమ్ పాల్గొన్నారు.

బ్యాట్ బహుకరిస్తున్న ఎస్ఐ

విద్యార్థినికి ఫైబర్ బ్యాట్ వితరణ

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని ఏఎల్ పురం జెడ్పీ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న బి.ప్రవల్లిక ఆంధ్రప్రదేశ్ ఎస్‌జిఎఫ్ గేమ్స్ బాల్‌బ్యాడ్మింటన్ క్రీడల్లో ఉమ్మడి విశాఖ జిల్లా తరపున ఎంపిక అయ్యింది. దీంతో ఈ నెల 6, 7 తేదీల్లో అన్నమ్మయ్య జిల్లాలో జరిగే అండర్ 14 రాష్ట్ర క్రీడా పోటీలకు వెళ్లనుంది. ఈ మేరకు సోమవారం కృష్ణదేవిపేట ఎస్సై వై.తారకేశ్వరరావు విద్యార్థినిని అభినందిస్తూ ఫైబర్ బ్యాట్, రవాణా ఖర్చులకు నగదును బహుకరించారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి వెంకటరమణ పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలు మోస్తున్న గిరిజనులు

గిరిజనులకు కరెంట్ కష్టాలు

ప్రజాశక్తి-రోలుగుంట:రోలుగుంట మండలం ఆర్ల పంచాయతీ నిలిబంద పీవీటీజీ గ్రామానికి ఎట్టకేలకు విద్యుత్ సౌకర్యం కల్పించారు. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో పిత్రిగెడ్డ గ్రామం నుంచి నాలుగు కిలో మీటర్లు కొండ శిఖర గ్రామానికి ఆదివాసీ గిరిజనులు 72 విద్యుత్ స్తంభాలను మోయాల్సిన పరిస్థితి ఏర్పడింది. తక్షణమే రోడ్డు సౌకర్యం కల్పించి తమ కష్టాలను తీర్చాలని వారు కోరుతున్నారు.

ఆధార్ కేంద్రం కిటకిట

- సర్వర్ పనిచేయక తంటాలు పడుతున్న తల్లికి వందనం లబ్ధిదారులు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: తల్లికి వందనం లబ్ధిదారులు స్థానిక ఆధార్ నమోదు కేంద్రాల్లో ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం తల్లికి వందనం లబ్ధిదారులకు త్వరలో పథకాన్ని అందిస్తున్నట్లు తెలియజేసింది. ఆధార్, స్కూల్ నమోదులోను ఒకే విధంగా డేటా ఉండాలని సూచించింది. దీంతో, తప్పులను సరి చేసుకొనేందుకు పాఠశాలల సిబ్బంది తల్లిదండ్రులకు తెలియజేయడంతో ఆధార్ కేంద్రంలో విద్యార్థుల తాకిడి పెరిగి కిక్కిరిసిపోయింది. స్థానికంగా స్టేట్ బ్యాంక్, పెద్ద పోస్ట్ ఆఫీస్, బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ఆధార్ నమోదు కేంద్రాలు ఉన్నాయి. బిఎస్ఎన్ఎల్ ఆధార్ నమోదు కేంద్రంలో మాత్రమే సర్వర్ పని చేస్తుంది. మిగత కేంద్రంలో పనిచేయక పోవడంతో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమయంలో మరో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని లబ్ధి దారులు గగ్గోలు పెడుతున్నారు.బిఎస్ఎన్ఎల్ ఆధార్ నమోదు కేంద్రంలో సిబ్బంది వారికి సంబంధించిన వ్యక్తులకు ముందుగా టోకెన్ ఇస్తున్నారని మిగతా వారిని మరల మరల రమ్మంటున్నారని లబ్ధిదారులు ఆరోపించారు.సోమవారం రమ్మని చెప్పి టోకెన్‌లు లేవని చెపుతున్నారని నాతవరం మండలానికి చెందిన అంకంరెడ్డి సత్యనారాయణ తెలియజేశారు.

ఆధార్ కేంద్రంలో లబ్ధిదారులు

అసభ్య ప్రవర్తనపై బాలికల నిరసన

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండల కేంద్రం లో ఎస్సి బాలికల వసతి గృహం లో బాలికల పరిస్థితి అత్యంత దయ నీయంగా మారింది. నూతనంగా విధులు చేపట్టిన మెట్రేన్ కుమారుడు తమ పై అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని పలువురు బాలికలు ఆరోపిస్తున్నారు. సోమవారం సాయంత్రం ప్రజాశక్తి విలేకరి తో తమ సమస్య ను పంచు కున్నారు..ఈ ఎస్సి బాలికల వసతి గృహంలో 6 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకూ సుమారు 110 మంది బాలికలు చదువుతున్నారు. ఇటీవల ఇక్కడ పని చేసిన వార్డెన్ రమణ గొలుగొండ వసతి గృహానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో చీడికాడ వసతి గృహం మెట్రేన్ లలిత ఇన్ ఛార్జ్ వసతి గృహాధికారిగా జిల్లా ఉన్నతా ధికారులు నియమించారు. గత మూడు రోజుల కిందట ఈమె బాధ్యతలు చేపట్టా రు. మెట్రేన్ కుమారుడు ఆమె తో పాటు వసతి గృహానికి వస్తున్నారని బాలికలు చెప్పారు. తమను ముట్టు కునే ప్రయత్నం చేస్తున్నాడని పలువురు బాలికలు ఆరోపించారు. మెనూ అమ లు చేయడం లేదని అరటి పండ్లు, గుడ్లు, చిక్కీలు పెట్టడం లేదని బాలికలు తెలిపా రు. కిటికీ లపై దుస్తులు తీయక పోతే చెప్పు తో కొడతా అంటూ బెదిరిస్తున్నారని బాలికలు ఆందో ళన వ్యక్తం చేశారు. రెండు రోజులలో సమస్య ను పరిష్కరించాలని, ఈ మెట్రేన్ ఉంటే వసతి గృహం వదిలి వెళ్లి పోతా మని బాలికలు తెలిపారు. ఈ సమస్య పై నర్సీపట్నం ఏ ఎస్ డబ్ల్యు శ్యామల దృష్టికి చెప్పగా మంగళ వారం వసతి గృహానికి వెళ్లి సమస్య ను పరిష్కరిస్తానన్నారు.ఇప్పటికే మెనూ అమలు పై ఫోన్‌లో సమాచారం ఇచ్చారని మెట్రేన్ కుమారుడు వ్యవహారంపై బాలికలు తనకు చెప్పలేదన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతు న్నట్టు ఆమె పేర్కొన్నారు...

నిరసన చేపడుతున్న విద్యార్థులు

విపిఎ, డిసిఐలలో ముగిసిన విజిలెన్స్ వారోత్సవాలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా చేపట్టిన విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు సోమవారంతో ముగిశాయి. పోర్టు పరిపాలనా భవనంలోని సాంబమూర్తి ఆడిటోరియంలో ఈ మేరకు వేడుకలు నిర్వహించారు. సిబిఐ ఎస్‌పి మురళీ రాంభా గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజిలెన్స్ వారోత్సవాల ప్రాధాన్యతను తెలియజేశారు. వారోత్సవాల్లో భాగంగా వివిధ పోటీలు చేపట్టిన క్రమంలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ పిఎస్ఎల్.స్వామి, ఇతర విభాగాధిపతులు హాజరయ్యారు.

మాట్లాడుతున్న మురళీ రాంభా

'ఉక్కు' కార్మికుల గోడు పట్టదా ?

ప్రజాశక్తి -ఉక్కునగరం: ఉక్కు కార్మికుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం, ఉక్కు యాజమాన్యం చెలగాటమాడుతున్నాయని ఐఎన్‌టియుసి నాయకులు నీరుకొండ రామచంద్రరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 1362వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఐఎన్‌టియుసి కార్యకర్తలు, స్టీల్‌ప్లాంట్ కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ రెండు నెలలుగా ఉక్కు ఉద్యోగులకు, ఆరు నెలలుగా కాంట్రాక్టు కార్మికులకు సకాలంలో జీతాలు అందడం లేదన్నారు. ప్రధాని మోడీ ఓ వైపు దేశం వెలిగిపోతోందని బాకా ఊదుతున్నారని, మరోపక్క దసరా, దీపావళి పండగలకు కూడా జీతాలు అందక ఉక్కు కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. కార్మిక కుటుంబాలను మానసిక క్షోభకు గురిచేయడం తగదన్నారు. కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వచ్చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

అభివృద్ధి పనులపై సర్పంచ్‌లకు సమాచారమివ్వాలి

ప్రజాశక్తి -నక్కపల్లి:కూటమి ప్రభుత్వం హయాంలో పంచాయతీలో చేపడుతున్న అభివద్ధి పనులు సర్పంచ్ లకు సంబంధం లేకుండా చేపడుతున్నారని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, వైసిపి నేత వీసం రామకృష్ణ, వైసిపి సర్పంచ్ లు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఎంపీడీవో సీతారామరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో సర్పంచ్ లకు సంబంధం లేకుండా ఉపాధి హామీ పథకం నిధులు ద్వారా పంచాయతీల నుండి మ్యాచింగ్ గ్రాంట్ తో అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు., కనీసం సర్పంచ్‌లకు తెలియజేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు కచ్చితంగా సర్పంచ్ లకు తెలియజేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. సర్పంచ్ హక్కులను కాలరాయొద్దన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో వైస్ ఎంపీపీలు నానాజీ,ఈశ్వర రావు, వైసిపి మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి, సర్పంచ్ లు సాదిరెడ్డి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు,నూకరత్నం, సర్పంచ్ భర్తలు భార్గవ్, అల్లు రమణ, చిన్నబ్బాయి, నరసింహమూర్తి, ఎంపీటీసీ సభ్యులు గంటా తిరుపతిరావు, నాయకులు పాపారావు,తాతబాబు, చంద్రరావు పాల్గొన్నారు.

వినతి పత్రం ఇస్తున్న సర్పంచులు, వైసిపి నేత వీసం రామకృష్ణ

రిమ్ జిమ్‌లో పాల్గొన్న విద్యార్థులు

శ్రీ ప్రకాష్‌లో ఘనంగా రిమ్-జిమ్ ప్రారంభం

ప్రజాశక్తి -నక్కపల్లి:పాయకరావుపేట శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల్లో రిమ్ జిమ్ -2024 ఘనంగా ప్రారంభమైంది. ఈ రిమ్-జిమ్‌లో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల తుని, పాయకరావుపేట, అన్నవరం శాఖల విద్యార్థులు సుమారు 4500 మంది పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో సాహిత్యం, సంగీతం, ఆటలు, క్రీడలు, లలిత కళలు, థియేటర్ ఆర్ట్స్, సైన్స్ వంటి అనేక అంశాల మీద జూనియర్, సబ్ జూనియర్, సీనియర్, సూపర్ సీనియర్ విభాగాలలో 29 రకాల పోటీలు నిర్వహిస్తున్నామని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ తెలిపారు. ఈ రిమ్ జిమ్ కార్యక్రమం ఈ నెల 9 వ తేదీ వరకు నిర్వహిస్తామని, ఈ నెల 9న ముగింపు కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్, ప్రోగ్రాం కన్వీనర్, అకడమిక్ ఇన్చార్జిలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఐజి

ప్రజాశక్తి-అరకులోయ :అరకులోయ లోని పోలీస్ స్టేషను విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి సోమవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు.పోలీస్ స్టేషన్ లో క్రైమ్ రికార్డ్స్ ను పరిశీలించి కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. డిఐజి పలు సలహా సూచనలు చేశారు.రానున్న మూడు నెలలు అరకు లోయకు టూరిస్ట్ తాకిడి ఎక్కువగా ఉంటుందని సేఫ్టీపై జాగ్రత్త తీసుకోవాలన్నారు. అరకులోయలోని అన్ని హోటల్స్, రిసార్ట్స్, షాప్స్ లలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయించాలన్నారు. క్రమం తప్పకుండా స్కూల్స్, హాస్టల్ లను సందర్శిస్తూ విద్యార్థులు చెడు వ్యసనాల జోలికి పోకుండా అవగాహన కల్పించాలని సూచించారు. అరకు లోయలో ప్రాంతంలో జూదం, వ్యభిచారం, జరగకుండా చూడాలన్నారు.